సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టెక్నికల్ ఆఫీసరుగా గంగులయ్య

విశాలాంధ్ర-పులివెందుల: సీనియర్ ఫెడరేషన్ కమ్ నేషల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు టెక్నికల్ ఆఫీసరుగా కడప జిల్లా సీనియర్ క్రీడాకారుడు గంగులయ్య ఎంపికయ్యారు. వచ్చే నెల 1,2,3 వ తేదీలల్లో గోవాలో సాఫ్ట్‌బాల్ పోటీలకు ఈయన టెక్నికల్ ఆఫీసరుగా వ్యవహరించనున్నారు. టెక్నికల్ ఆఫీసరుగా ఎంపికైన గంగులయ్యను అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ వెంకటేసులు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ నాగేంద్ర, మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, సీవో ప్రసాద్, వైస్ ప్రెసిడెంటు శ్రీకాంత్‌రెడ్డిలు హర్షం వ్యక్తంచేశారు.

మనసులోమాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన మనసులో మాట (మనకీబాత్) కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని బీజేవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ కోరంరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేడియో ద్వారా మారుమూల ప్రాంతాలల్లో జరుగుతున్న అనేక మంచి విషయాలను స్పృశిస్తూ అనేక మంది విజయాలను దేశ ప్రజలకు పరిచయం చేస్తూ వంద నెలలుగా జనహృదయాలను స్పంచారన్నారు. ఏప్రిల్ 30వ తేదీన 100వ ఏపిసోడ్ ప్రసారమవుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర& సభ్యురాలు సుష్మ, మహేశ్వరి, బీజేవైఎమ& జిల్లా ఉపాధ్యక్షుడు సునిల్‌కుమార్ పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీకాంత్‌నాయుడు ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం ప్రజల అవసరాలకు అనుగుణంగా అందరికి అందుబాటులో ఇలాంటి మంచి పనులు చేయడం సంతోషకరం అని పేర్కొన్నారు. అనంతరం తాళ్ల ప్రొద్దుటూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గంగాధర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గండ్లూరు నాగేశ్వర రెడ్డి, తెలుగుమహిళా అధ్యక్షురాలు చామల పద్మజ, రంగయ్యానాయుడు, నాగమనాయుడు, రమేష్, రంగనాయకులు, శ్రీకాంత్ నాయుడు, రెండెద్దుల రాంప్రసాద్‌రెడ్డి, అరుణ్‌కుమార్ రెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్ పాలనను ప్రజలు హర్శిస్తున్నారు:ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగన న్నే మా భవిశ్యత్తు కార్యక్రమం ద్వారా 90 శాతం మంది ప్రజలు జగన్ పాలన ను హర్శిస్తున్నారని ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా భవిశ్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమం ఈనెల 7వ తేది నుండి 20వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి 45 లక్షల కుటుంబాలు స్వయంగా పాల్గొన్నారని ఒక కోటి 10లక్షల మంది మిస్డ్‌కాల్ ద్వారా పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన ప్రతి ఇంటిని, ప్రతి గడపను పార్టీలోని ప్రతి క్యాడర్ ప్రజలను కలవడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో 91వేలు ఇళ్లు ఉండగా 81555 ఇళ్లకు వెళ్లి జగనన్నే మా నమ్మకం స్టిక్కర్‌ను అంటిం చడం జరిగిం దన్నారు. అలాగే 62,680 మిస్డ్ కాల్స్ ద్వారా సంఘీభావం తెలిపారన్నారు. జగన్ పాలనను, సంక్షేమాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారని ఇది చూసి ఓర్వలేక తెలుగుదేశం నాయకులకు మింగుడు పడటం లేదని అన్నారు. ఎన్నికలు ఏడాది ఉండగా తమ పాలన పట్ల ప్రజలలో ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకునేందుకే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమా లు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, వెలవలి శేఖర్‌రెడ్డి, పోసా భాస్కర్, వరికూటి ఓబుల్‌రెడ్డి, పుల్లారెడ్డి, సారి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నరనంది ఉత్సవం

నేడు బ్రహ్మంగారి సజీవసమాధి నిష్ఠ వహించిన పవిత్రమైన రోజు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞానకర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయం నందు గురుపూజ మహో త్సవాల సందర్భంగా ఉదయం 5గంటల నుంచి శ్రీ వీరబ్రహ్మ సుప్ర భాతం, నామ సంకీర్తనం, 8గంటలకు అభిషేకం, సహస్ర నామార్చన, 10గంటలకు ఉత్సవం-ఉభయదాతలు: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన నిత్య అన్నదాన విశ్వబ్రాహ్మణ సేవాసంఘం (విజయవాడ), రాత్రి 10గంటలకు నరనంది ఉత్సవం-ఉభయదాతలు: శ్రీ నీరొద్దుల పాపయ్య గారి కుమార్తె శ్రీమతి వెంకటమ్మ, రామాపురం,(బద్వేలు), తదనంతరం హరికథా కాలక్షేపము శ్రీ పాలరామాంజనేయులు భాగవతార్ నిర్వహించారు.

నేటి కార్యక్రమాలు: నేడు ఆదివారం ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామ సంకీర్తనం, 8గంటలకు అభిషేకం, సహస్ర నామార్చన, మధ్యాహ్నం 12గంటలకు దీక్షా బంధనాలంకారోత్సవం-ఉభయదాతలు కీ.శే శ్రీ ఇరగంరెడ్డి మూలింటి నాగిరెడ్డి, వీర ధర్మపత్ని వెంకటమ్మ(వాసుదేవపురం, ప్రొద్దుటూరు తాలుకా), సాయంత్రం 6గంటలకు ఉపన్యాసం-ఉపన్యాసకులు: కందిమల్లాయ పుర సంస్థాన ఆస్థాన విద్యాంసులు నిగమాగమ కళాకోవిద మహామహోపాధ్యాయ డా.పెదపాటి నాగేశ్వరరావు గారు, రాత్రి 8గంటలకు హరికథా కాలక్షపము శ్రీ ముదపాక బాలసుందరం భాగవతార్, 11గంటలకు హరికథా కాలక్షేపము-శ్రీ తుర్లపాటి శంభయ్యాచార్య భాగవతార్ తదనంతరం నంది ఉత్సవం ఉభయదాతలు శ్రీ తాడిగొట్ల వీరారెడ్డి, నారాయణరెడ్డి గార్లు పెద్దపుత్ర, కమలాపురం తాలుకా. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను దేవస్థాణం ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి పర్యవేక్షణలో బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటుచేశారు. అదేవిధంగా ఈశ్వరిదేవి ఆలయంలో కూడ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు.

సంగాలపల్లె రైతు సమస్యలను పరిష్కరించాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-వేంపల్లె: వైఎస్సార్ జిల్లా వీరపు నాయునిపల్లె మండ లం సంగాల పల్లె రైతు ల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసి డెంటు విశ్వనాథరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రధానపంటగా వేసిన పత్తి దిగుబడి ఏ మాత్రం చేతికందలేదన్నారు. ఇందుకు రైతులకు ప్రత్యామ్నాయంగా బీమాతో పాటు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వరాయసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి పెద్దకాల్వను శుభ్రపరచి, పిల్లకాల్వ ద్వారా నీటిని అందజేయాలన్నారు. ప్రాజెక్టు నుంచి పంటకాల్వకు మాత్రమే నీటిని విడుదలచేసి, వృధాగా వెళున్న నీటికి అడ్డుకట్ట వేయాలన్నారు. అలాగే నలవలకట్ట వద్ద రాకపోకలకు అనుకూలంగా వంతెన ఏర్పాటు చేయాలన్నారు. వేంపల్లె-యర్రగుంట్ల రోడ్డు నుంచి సంగాలపల్లె మీదుగా బసిరెడ్డిల్లి వరకు రోడ్డుకు మరమ్మతుల చేపట్టాలన్నారు. జమ్మలమడుగు నుంచి గండిక్షేత్రం వరకు గతంలో బస్సు సౌకర్యం ఉండేదని, ఈ సర్వీసును తాత్కాలికంగా రద్దు చేయడం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయాణీకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని బసు సర్వీసును పునరుద్దరించాలని ఆయన కోరారు.రైతు పండించిన అన్నిరకాల దిగుబడికి కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పనులు వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఆయన కోరారు.. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, శివ, వెంకటేష్, రైతులు ఉన్నారు.

అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని గౌస్ నగర్ లో ఉన్న హిందూ స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ స్మశాన వాటిక కమిటీ సభ్యులు బండి బాబు బండారు శివ కేశవ కోరారు. శనివారం ఈ సందర్భంగా కడప ప్రెస్ క్లబ్ లో వారు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరం గౌస్ నగర్‌లోని రహమతీయ థియేటర్ వెనుక ఉన్నసర్వే నెంబర్943లో స్మశాన వాటికను కాపాడుకొనేందుకు పోరాటం చేస్తున్నామన్నారు. 1974వ సంవత్సరం నుండి పోరాటం చేయగా1976లో నీలం సంజీవరెడ్డి కలెక్టర్ గా ఉన్నప్పుడు 6.40 ఎకరాలు శృశానవాటిక ను మంజూరుచేసి బండలతో ప్రహరి గోడ నిర్మించారన్నారు. ఆ స్థలానికి సంబంధించిన టిడిపి నాయకులు అమీర్ బాబు డాక్యుమెంట్లు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం అంజద్ బస్ ఇదంతా చేస్తున్నారని అనడంలో వాస్తవం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న 4.07 ఎకరాల శ్మశానం కాపాడి హద్దులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్య స్వర్ణ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యం లో కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు ఏఐటీయూసీ జిల్లా సమితి పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే.మద్దిలేటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్టర్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా 11వ పిఆర్సి లో చట్టబద్ధంగా సిఫారసు చేసిన పిఆర్సి కమిషనర్ సిఫార్సులను కాదని అధికారుల కమిటీ వేసి 10వ పిఆర్సి లోని ప్రయోజనాలను కూడా రద్దుచేసి ఉద్యోగుల వైపు నడిపించిన ఘనత ఈ ప్రభు త్వానిదే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలపై పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మద్దతుగా ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాల్సిందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ జెఎసి అమరావతి కడప జిల్లా నాయకులు మరియు కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్ సర్వే ముగింపు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : జగన్ అనే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన తో గ్రాండ్ విజయ వంతమైందని ఏప్రిల్ 7 వ తేదీ నుంచి 29వ తేదీ వరకు 15వేల సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్ సర్వే ముగిసిందని శనివారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఆధారంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే పి రవి రెడ్డి మాట్లాడుతూ 7 లక్షల మంది పార్టీ సైనికులు మెగా పీపుల్ సర్వేలో ప్రతి ఇంటిని సందర్శించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు అన్నారు. మెగా పీపుల్ సర్వే లోని మధ్యంతర ఫలితాల నివేదికను విలేకరుల సమావేశం ముందు తెలియపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి 45 లక్షల ఇండ్లను సందర్శించి అందులో కోటి పది లక్షల ఇండ్లు జగనన్నకు చరవాణి ద్వారా (మిస్డ్ కాల్) రూపంలో మద్దతు తెలిపారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు జరిగిన మంచిని వివరించాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్సిపి ముందుకు వెళుతుంది అన్నారు. జగనన్న నువ్వే మా నమ్మకం సర్వేలో పాల్గొన్న ప్రతి కార్యకర్త నాయకులకు కృతజ్ఞతలు అభినందనలు. ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జెడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి నగర వైస్ చైర్మన్ లు మారుజోళ శ్రీనివాస్ రెడ్డి మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్) మండల ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి వార్డు కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యుసిఐఎల్ అధికారుల హామీలకు దిక్కెవరు...?

పర్యావరణ పరిరక్షణ ఏమైంది- అంతర్జాతీయస్థాయి కార్పోరేట్ ఆసుపత్రి ఎక్కడ- చూడ చక్కని రహదారులేవీ

విశాలాంధ్ర- వేముల: వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం వేముల మండలం మబ్బుచింతలపల్లె పంచాయతీ పరిధిలోని ఎమ్ తుమ్మలపల్లి వద్ద ఏర్పాటు చేసిన యురేనియం ప్రాజెక్టునకు సంబంధించి నాడు యుసిఐఎల్ అధికారుల హామీలకు దిక్కెవరు అంటూ ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యురేనియం ప్రాజెక్టు ప్రారంభంలో అధికారులు ఆ ప్రాంత బాధితులకు వరాల జల్లు కురిపించారు. ఇందులో పర్యావరణ పరిరక్షణ, అంతర్జాతీయ స్థాయిలో కార్పోరేషన్ ఆసుపత్రి, చూడ చక్కని రహదారులు ఏర్పాటు చేస్తామంటూ హామీలమీద హామీలు గుప్పించారు. యురేనియం ప్రాజెక్టు ప్రారంభించి పదేళ్లు కావస్తున్నా ఆ హామీలలో ఏ ఒక్కటి నెరవేరలేదని బాధిత ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభం సమయంలో అణుధార్మికశక్తి (రేడియేషన్) ప్రభావం వల్ల మానవాళి మనుగడతో పాటు పశుపక్ష్యాది జీవరాసులకు సైతం హాని కలుగుతుందంటూ అప్పట్లో ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, మానవ హక్కుల వేదిక, పౌరహక్కుల సంఘాలు తదితర స్వచ్చంద సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. యురేనియం ప్రాజెక్టు వద్దంటూ ఉద్యమాలు కూడా ఉవ్వెత్తున ఎగిశాయి. అప్పట్లో ఆందోళనలు మిన్నంటుతుండటంతో యుసిఐఎల్ అధికారులు స్పందించి యురేనియం ప్రాజెక్టు ప్రాంతాల ప్రజలకు చల్లని కబుర్లు చెప్పారు. యురేనియం ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల చుట్టూ పర్యావరణ పరిరక్షణ దిశగా మొక్కలు నాటి అవి వృక్షాలుగా అవతరించే వరకు కాపాడుతాం, అలాగే వారి పిల్లల చదువుల నిమిత్తం ప్రైవేటు కార్పోరేట్ స్థాయి పాఠశాలలు ఏర్పాటు చేస్తాం, అలాగే వైద్యపరంగా అంతర్జాతీయస్థాయికి తగ్గట్టు ఆసుపత్రి నిర్మిస్తాం. అన్నిటికి మించి ఆ ప్రాంతాలను అభివృద్ధిలో భాగంగా చూడ చక్కని రహదారులను ఏర్పాటు చేస్తామని హామీలిచ్చారు. యుసిఐఎల్ అధికారులు ఆదిలో ఇచ్చిన హామీలలో ఇంత వరకు ఏ ఒక్కటి నెరవేరలేదు. హామీలు అమలు చేయని కారణంగా వాటి పర్యవసానం ఇలా ఉంది. టైలింగ్‌పాండ్ సరైన నిర్వహణలేని కారణంగా కలుషితనీరు కెకె కొట్టాల, మబ్బు చింతలపల్లె గ్రామాల పరిధిలో ప్రవేశించడంతో సారవంతమైన భూములు పనికిరాకుండా పోయాయని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయమై అప్పట్లో ఆ ప్రాంత రైతులు ధర్నాలకు దిగారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి చొరవతో రైతుల పరిస్థితిని సీఎండికి వివరించారు. అనంతరం సీఎండి హన్సరి ఆ ప్రాంతాలనను పర్యటించారు. అయితే ఆయన పర్యటనలో కలుషిత ప్రభావం ఎంత వైపరీత్యానికి దారితీస్తుందోన్న విషయాన్ని గ్రహించినట్లు ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. దీనితో ఆయా ప్రాంతాల ప్రజలు చాలా వరకు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. రోగాల నయం కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి చివరకు అప్పులపాలయ్యారు. యురేనియం పట్ల ఎదురవుతున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని యుసిఐఎల్ అధికారులు తూతు మంత్రంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలా ఏళ్ల తరబడి జీవనయానం సాగిస్తున్న యురేనియం ప్రాంత ప్రజలకు దిక్కుదివానం లేకుండా పోయింది. ఇప్పటికైనా యుసిఐఎల్ అధికారులు గ్రహించి ప్రారంభంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి శ్రద్ధ చూపాలి, అలాగే బాధిత ప్రాంతాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా యుసిఐఎల్ అధికారులు స్పందించాలని యురేనియం ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఎర్రగుంట్ల సమస్యలపై స్పందించరా..!

పురపాలికకు గండికోట నీరు ఎప్పుడు ?- మురుగుకాలువలు లేక రోడ్లపై చేరుతున్న నీరు

పాలకపక్షానికి విపక్ష నేత 'భూపేష్' సూటి ప్రశ్న

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నాలుగేళ్ల పాలనలో పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలికలో తమ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందంటూ స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పదే పదే చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, ఇక్కడి సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా మారాయని నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం పురపాలిక ఆరవ వార్డులో ఆయన శ్రేణులతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పేరిట విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడమే కాకుండా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగుకాలువలు లేకపోవడం, దోమలను నివారించడంలో విఫలం అయిన అధికారుల తీరుతెన్నులను ప్రజలు భూపేష్ దృష్టికి తెచ్చారు. అలాగే మంచినీరు వారానికి ఒకసారి మాత్రమే సరఫరా అవుతుండడంతో వేసవికాలం తగినంత నీరు లేక ఇబ్బందులు పడుతున్నవిషయాన్ని పలువురు ఆయన వద్ద ప్రస్తావించారు. పాలనా వ్యవస్థ నిర్వహణ సరిగ్గా లేని కారణంగా ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తాము అధికారంలోకి రాగానే ఇలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని భూపేష్ భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా కడప రోడ్డులో మురుగుకాలువలు నిర్మించని కారణంగా వర్షపునీరు రోడ్డుపైనే నిలిచి ప్రజలకు అసౌకర్యంగా ఉన్నప్పటికీ పాలకులు శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించకపోవడం దారుణమన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.109కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో గండికోట జలాశయం నుండి ఎర్రగుంట్ల పురపాలికకు నీటి సరఫరాకు ఉద్దేశించిన పనులు ఏమయ్యాయో పురప్రజలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ఎందుకు ప్రారంభంకాలేదో అందులోని మర్మమేమిటో బహిర్గతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2012లో పురపాలికగా రూపాంతరం చెందినప్పటికీ ఇప్పటి వరకు డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం లభించకపోవడం పాలకుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన దుయ్యపట్టారు. డంపింగ్ యార్డుకు సంబంధించి గత సార్వత్రిక ఎన్నికలకు ముందు హనుమనగుత్తి రస్తాలో భూమి కొనుగోలుకు ప్రయత్నాలు జరగగా ఎన్నికల నేపథ్యంలో అది కార్యరూపం దాల్చలేకపోయిందని గుర్తుచేశారు. వలసపల్లె రస్తాలో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులు పూర్తి అయినప్పటికీ అక్కడి వీధులకు అనుసంధానంగా ర్యాంపుల నిర్మాణం చేపట్టకపోవడంతో ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ఏర్పాటుతో వీధులు తగ్గుగా మారిన నేపథ్యంలో ర్యాంపుల నిర్మాణం జరగక ఇక్కడి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన పాలక పక్షానికి గుర్తుచేశారు. సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లోపించిన పాలక పక్ష నేతలు కాలక్షేపం కోసం పర్యటనలు కొనసా గించడం మినహా సాధించిన అభివృద్ధి ఏమీ లేదని భూపేష్ దుయ్యపట్టారు. అంతకుముందు బాణాసంచా పేలుళ్లు, డప్పువాయిద్యాలు, పూల వర్షం కురిపిస్తూ పూలమాలల తో శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సుంకర నాగేశ్వరరావు, ఎలకల బయ్యపురెడ్డి, పసుపుల రమేష్‌రెడ్డి, టైలర్ మాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి నీటి యంత్రం వితరణ

విశాలాంధ్ర-రాజుపాలెం : మండలంలోని పగిడాల గ్రామ పంచాయతీ కార్యాలయానికి అదే గ్రామానికి చెందిన గూడా వెంకట నారాయణరెడ్డి శుద్ధి నీటి యంత్రాన్ని శుక్రవారం వితరణగా ఇచ్చారు. అనంతరం ఆ యంత్రం వద్ద ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గూడా ప్రతాపరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను అందించాలి

విశాలాంధ్ర-గోపవరం : రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ కోరారు. శ్రీధనలక్ష్మి విత్తనాలు, పురుగు మందుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి స్టాకు వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. అక్కడి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ప్రారంభమైన మొలకల పౌర్ణమి

విశాలాంధ్ర- సింహాద్రిపురం : మండలంలో శుక్రవారం నుంచి మొలకల పౌర్ణమిని ప్రారంభించారు. నవ ధాన్యాలతో ఒక్కొక్క కుంపటిలో ఒక్కొక్క రకపు ధాన్యాలు వేసి పూజలు ప్రారంభించారు. ఈ పూజలు మొలకల పౌర్ణమిగా నిర్వహిస్తారు. ఈ ధాన్యాలలో బాగా మొలక వచ్చిన పంట ఈ ఏడాది బాగా పండుతుందని పూర్వీకుల నమ్మకం.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -వల్లూరు : కడప జిల్లాలోని పలు ప్రాజె క్టుల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆయాలు, మినీ అంగ న్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ రాణి పేర్కొన్నారు. అందులో భాగంగా 12 అంగన్వాడీ కార్యకర్తలు, 40 సహాయకులు, మరో 04 మినీ అంగన్వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ మేరకు కార్యకర్త పోస్టులకు పదో తరగతి, ఆయా, మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. వల్లూరు మండలం నందు చిన్న పుత్తలో హెల్పర్ పోస్ట్ , కేబి జె నగర్ ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు .ఆసక్తి, అర్హత కలిగిన మహిళలు మే నెల మూడో తేదీలోగా అన్ని పత్రాలతో కూడిన దరఖాస్తులను సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందించాలని మే 9తేదీన అన్ని ఆర్డీవో కార్యాలయాల్లో ముఖాముఖి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

మద్యం దుకాణం ఎత్తివేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని ప్రభుత్వ మద్యం దుకాణం నివాసాలకు పక్కన ఉండటంతో పాటు, కొండాపురంలోని పాత ఊర్లోకి వెళ్లే మార్గంలో ఉండటంతో ఈ మార్గం గుండా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ ఉన్న దుకాణం వెంటనే ఎత్తివేయాలని సీపీఐ, ఏఐటీయూసీ, మానవహక్కుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. అనంతరం తహసీల్దార్ శోభన్‌బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గం గుండా నిత్యం వందలాది మంది తిరుగుతుంటారని, ముఖ్యంగా మహిళలు, అబ్బాయిలు ఈ మార్గం గుండా వెళ్లాలంటే భయభ్రాంతులకు గురౌతున్నారని పేర్కొన్నారు. అక్కడ మద్యం తాగిన వారు గుంపులుగుంపులుగా రోడ్డుకు అడ్డంగా ఉండటం, అసభ్యకర మాటలు, ఇంకోసారి కొట్లాడుకోవడం వంటివి చేస్తుండటంతో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్షర స్కూల్, తహసీల్దార్ కార్యాలయం వంటివి ఉండటంతో అటువైపు తప్పక వెల్లాల్సిన పరిస్థితి. ప్రయాణం చేయాల్సిన వారు ఇటు వైపు రావాల్సిన పరిస్థితి, కావున అధికారులు స్పదించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే తహసీల్దార్, పోలీస్ వారికి, ఎక్సైజ్ అధికారులకు నివేదిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, హ్యూమనరైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, రామిరెడ్డి, ప్రసాద్, బాబు, మహబుబ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-లింగాల: అంగన్‌వాడి ఖాళీగా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐసిడిఎస్ఒ సిడిపిఒ సునీత అన్నారు. నియోజకవర్గంలోని వేముల, పులివెందుల, సింహాద్రిపురం, లింగాల, తొండూరు మండలాలల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిలో వేముల మండలంలోని నారేపల్లిలో ఏడబ్ల్యుడబ్ల్యు ఓసిలకు, పులివెందుల పట్టణంలోని రాజ్యలక్ష్మి పరిధిలోని 22వ వార్డు ఏడబ్ల్యుహెచ్ పోస్టు ఓసీలకు, సింహాద్రిపురం మండలంలోని అహోబిలాపురం గ్రామంలో మినీ ఏడబ్ల్యుడబ్ల్యు పోస్టు ఓసీలకు, లింగాల మండలం కె చెర్లోపల్లె గ్రామంలో మినీ ఏడబ్ల్యుడబ్ల్యు పోస్టు ఓసీలకు తొండూరు మండలం యాదవవారిపల్లె గ్రామంలో మినీ ఏడబ్ల్యుడబ్ల్యు పోస్టు ఓసీలకు కేటాయించినట్లు తెలినపారు. ఆ మేరకు కలెక్టరు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సునీత వెల్లడించారు. వచ్చే నెల 3వ తేదీలోపు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

అనుమానస్పదంగా వివాహిత మృతి

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండలం లోని బ్రాహ్మణ వీధిలో శనివారం వివాహిత లక్ష్మీ ప్రసన్న ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బాధితురాలి భర్త తెలుపడం జరిగింది. ఆత్మహత్య చేసు కున్న తీరు అనుమానస్పదంగా ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఒంటి మిట్ట మండలం మాధవరం గ్రామానికి చెందిన లక్ష్మి ప్రసన్న 2021 అక్టోబర్ లో నందలూరులో ఉండే సాయి మధన్ తో యేడాది క్రితం ప్రేమ వివాహం అయ్యింది. సంసారం సజావుగా సాగుతున్న తరుణంలో లక్ష్మీ ప్రసన్న సెల్ ఫోన్ లోని మాజీ ప్రియుని వీడియోలు మరియు చాటింగ్ ను భర్త సాయి మదన్ కంట పడినట్టు తెలిసింది. దీనితో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి.ఈ విషయాన్ని భర్త భార్య కుటుంబ సభ్యుల దృష్టికి తెచ్చే యత్నం చేయగా శనివారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరు లేని సమయంలో లక్ష్మి ప్రసన్న ఉరి వేసుకొని బలవన్మరం చెందింది. భర్త ఇంటికి చేరుకొని తలుపులు బద్దలు కొట్టి హాస్పిటల్ కు తీసుకొని పోగా మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.కాగా మృతురాలి మృతి చెందిన తీరు, లక్షణాలను చూసి పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సంఘటన స్థలానికి నందలూరు పోలీసులు, తాహసీల్దార్ చేరుకొని మృతురాలి లక్ష్మీ ప్రసన్న సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.కాగా మృతు రాలి తల్లిదండ్రులు సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుమార్తెను ఆమె భర్త తల్లి కలిసి వేధింపులకు గురి చేసి చంపారని రావూరి కానక రత్నాచారి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రేమ పేరుతో మోసం చేసి పెండ్లి చేసుకొని డబ్బు కోసం చంపేసారని ఆరోపించారు.తమ కుమార్తెను చంపిన వారిని అరెస్టు చేసి న్యాయం చేయాలని, మ్యరొక్కరికి అన్యాయం జరగదని డిమాండ్ చేసి బోరున విలపించారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



రాజంపేట ప్రత్యేక న్యాయస్థానం ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్‌గా పసుపులేటి శంకర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలానికి చెందిన పసుపులేటి శంకర్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నమయ్య జిల్లా రాజంపేట ప్రత్యేక న్యాయస్థానం ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ న్యాయమూర్తిగా పసుపులేటి శంకర్‌ని నియమించింది. శంకర్ ఒంటిమిట్టలో పేద ప్రజలకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటుచేసి కొంతకాలం నిర్వహణ బాధ్యతలు, పర్యవేక్షణ చేశారు. అల్విన్ కర్మాగారంలో యూనియన్ కార్యదర్శిగా సేవ చేశారు. తెలుగు పత్రికా రంగంలో ఆయన చేసిన సేవలు గాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ప్రాత్రికేయునిగా ప్రభుత్వ మన్ననలు పొందారు. అనేక హిందూ ధార్మిక కార్యక్రమాలకు ఆధ్యాత్మిక వక్తగా సుపరిచితులు పసుపులేటి శంకర్. కడప శంకరాపురంలోని శ్రీ భువనేశ్వరి మాత ప్రార్థన కేంద్రం తరపున సనాతన ధర్మ ప్రచారం కోసం వెలుపడే సత్యవాదిని ఆధ్యాత్మిక మాసపత్రికలో గౌరవ సలహా సభ్యులుగా శంకర్ ప్రస్తుతం సేవ చేస్తూ ఉన్నారు. వీరిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాజంపేట ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తిగా నియమించడం పట్ల సత్యవాదిని పత్రికా యాజమాన్యం, పలు హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రత్యేక అభినందనలు తెలిపారు. సామాజిక సేవలో సేవా తత్పరతతో నిబద్ధతగా పనిచేస్తున్నటువంటి పసుపులేటి శంకర్‌కి పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఒంటిమిట్ట కోదండ రామయ్య స్వామి కల్పించినట్లు పలువురు ఆధ్యాత్మిక వక్తల అభిమతం.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కలసపాడు : విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బబారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఇంటి వద్ద ఉంటూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పై దృష్టి సారించి ఇంటి వద్ద తల్లిదండ్రులకు చేయూ తన ఇవ్వాలని సూచించారు. రోజూ ఐదు నుంచి ఆరు లీటర్ల నీళు తీసుకోవాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా వాడాలన్నారు.

అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తా

విశాలాంధ్ర-కలసపాడు : సీఎం జగన్ ఇచ్చిన బాధ్యతాయుతమైన పనిని అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించేందుకు కృషిచేస్తానని ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాను చిన్నతనం నుండి వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడిచి ఆనాటి నుండి నేటి వరకు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చేందుకు పనిచేస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆశీస్సులతో ఏపీటూరిజం శాఖ డైరెక్టర్‌గా ఇచ్చిన బాధ్యతను తప్పక నెరవేరుస్తానని తెలిపారు.

ప్రమాదకరంగా మట్టికుప్పలు

విశాలాంధ్ర-దువ్వూరు : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులో కేబుల్ లాగేందుకు గుంతలు తీశారు. ఈ సందర్భంగా మట్టిని రోడ్డు పక్కగా కుప్పగా వేశారు. అయితే అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదు. మట్టి కుప్పలు వేయడంతో పాటు రోడ్డుపైనే కంకర అడ్డంగా వేశారు. ఇవి రాత్రి వేళ ప్రయాణించే వారికి ప్రమాదకరంగా ఉన్నాయి. ముఖ్యంగా బైక్లపై వెళ్లే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ద్విచక్రవాహనదారులు కోరుతున్నారు.

ఉక్కు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర- ఖాజీపేట : రాష్ట్ర విభజన చట్టంలోని హామీల మేరకు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నపాటి వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆయన ఖాజీపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఏడేళ్లు కావస్తోందన్నారు. శిలాఫలకాలకే పరిమితం తప్ప నిర్మాణానికి నోచుకోలేదని విమర్శించారు. ఉక్కు ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా లక్ష ఉద్యోగాలు, పరోక్షంగా లక్షా 50 వేల ఉద్యోగ అవకాశాలు ఉన్నా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోనే అత్యంత కరువు పీడిత ప్రాంతం కడప జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర ప్రాంతలకు వెళ్ళు తున్నారని తెలిపారు. ఉక్కు ఫ్యాక్టరీ పనులను వెంటనే చేపట్టని పక్షంలో అన్ని విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు.

ప్రతి హామీని నెరవేర్చిన సీఎం జగన్

విశాలాంధ్ర-ఖాజీపేట : ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని కొత్త పుల్లూరు, ఆంజనేయకొట్టాలు గ్రామాల్లో ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల కరీముల్లా, అంజనేయ కొట్టాలు సర్పంచు గోపి రెడ్డి పెద్దిరెడ్డి, ఎంపిటిసి మీసాల సుజనమ్మ పుల్లూరు ఉప సర్పంచు ఇరగంరెడ్డి నాగేశ్వర్రెడ్డి, వైస్ ఎంపిపి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ మున్వర్ హుసేన్, మండల సచివాలయ కన్వీనర్ పాల్గొన్నారు.

మే 1 నుంచి వెల్లాల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-రాజుపాళెం : వెల్లాలలోని శ్రీచెన్నకేశవ, సంజీవ రాయ, భీమలింగేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాలు మే 1 నుంచి 9వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా 2న కల్యాణోత్సవం, 4న హనుమంతోత్సవం, 5న గరుడోత్సవం, 7న రథోత్సవం (తిరుణాల) కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కానాల విజయలక్ష్మి, ఈఓ బీవీ నర సయ్య, వైఎస్సార్సీపీ నాయకుడు కానాల బలరామి రెడ్డి తెలిపారు. 5న శుక్రవారం రాత్రి ఆర్కెస్ట్రా ఉంద న్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని భక్తులే కాక ఇతర రాష్ట్రాల నుంచి వస్తారని బలరామిరెడ్డి చెప్పారు.

నేడు తిరుణాల

విశాలాంధ్ర-కలసపాడు: మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పక్కన వెలసిన అభయాంజనేయ స్వామి తిరునాల ఈనెల 30వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బండలాగుడు పోటీలు, కోలాటం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

మహమ్మద్ దౌలని పరామర్శించిన పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం వనిపెంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మహమ్మద్ దౌల కుమారుడు ఆరీఫ్ కొన్నిరోజుల క్రితం కువైట్ దేశంలో మరణించగా, ఇవాల వాళ్ల ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ , మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మెప్మాలో వసూళ్ల పర్వం

- రూ.20లక్షల రుణానికి రూ.10వేలు కమీషన్
- బిర్యానీ అదనం
- స్పందనలో ఫిర్యాదుకు నిర్ణయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పొదుపు సంఘాల మహిళా సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరైన సమయంలో కమీషన్ల కోసం కొందరు మెప్మా సిబ్బంది కక్కుర్తి పడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. స్థానిక పురపాలిక పరిధిలో 622 వరకు పొదుపు సంఘాలు ఉన్నాయి. పురపాలిక కావడంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులు పొదుపు సంఘాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంటారు. మెప్మాలో ముఖ్యభూమిక పోషించాల్సిన టౌన్‌మిషన్ కోఆర్డినేటర్ (టీఎంసీ) పోస్టు ఖాళీగా ఉంది. ఇరువురు సీఓలు, మరికొంత మంది ఆర్‌పీలు పొదుపు సంఘాల వ్యవహారాలను చక్కబెడుతుంటారు. సహజంగా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు మంజూరైన సమయంలో పదిమందితో కూడిన సంఘం నుంచి ఒక్కో సభ్యురాలి వద్ద నుండి రూ.200 వసూలు చేయడం సాంప్రదాయంగా మారింది. గతంలో రూ.120 అనంతరం రూ.150గా ఉండేది. తాజాగా ఇది రూ.200కు చేరింది. అంతవరకు బాగానే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా పట్టణానికి చెందిన ఓ సంఘానికి రూ.20లక్షలు రుణం మంజూరైంది. పది మందితో కూడిన ఈ సంఘం నుండి ఒక్కో సభ్యురాలు రూ.వెయ్యి వంతున చెల్లించాల్సిందేనని సదరు సంఘానికి సంబందించిన ఆర్‌పి డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ మొత్తంలో అధిక భాగాన్ని పెద్ద మేడమ్‌కు ఇవ్వాల్సి ఉంటుందని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. రూ.10వేలతో పాటు పదిమందికి బిర్యానీ సమకూర్చాలని కూడా కోరినట్లు తెలుస్తోంది. దీంతో ఖంగుతిన్న సదరు సంఘానికి చెందిన కొందరు సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటకు పొక్కడంతో మెప్మా సిబ్బంది సభ్యులపై రుసరుసలాడుతూ ఆ సంఘం ప్రతినిధికి ఫోన్ చేసి తాము డబ్బు అడిగిన సంగతి అందరికీ తెలిసేలా ఎందుకు వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. సదరు ప్రతినిధి సంఘానికి చెందిన పలువురు సభ్యులతో ఈ అంశంపై మాట్లాడుతూ కమీషన్ ఇచ్చేందుకు ఆర్థిక స్థోమత లేదా అంటూ మండిపడినట్లు సమాచారం. ఇవ్వలేనివారు ఇలా ప్రచారానికి తెరలేపడం దేనికంటూ దబాయించినట్లు తెలుస్తోంది. ఓ వైపు ప్రతి నెల జీతాలు పుచ్చుకుంటూ అదనంగా కమీషన్ల కోసం కక్కుర్తి పడడం ఏ మేరకు సబబో సదరు సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకోవాల్సి ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒకవైపు అవినీతికి ఆస్కారం లేకుండా అధికారులు వ్యవహరించాలని పదేపదే చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇలా జరుగుతుండడం శోచనీయం. కాగా ఈ అంశంపై సంఘానికి చెందిన ఓ సభ్యురాలి భర్త ఈ వ్యవహారంపై సోమవారం కడప కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) అలాగే వెంకటప్ప ఇంగ్లీషు మీడియ పాఠశాల, రమణప్ప ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 6వ తరగతిలో ప్రవేశం కోసం జవహర్ నవోదయ విద్యాలయం వారు ఈ పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల పరిశీలకులు ప్రసాద్, రవీంద్ర, చిట్టిబాబులు మాట్లాడుతూ పరీక్ష ఏర్పాట్లకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పులివెందుల ప్రాంతం నుంచి సుమారు 481 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా, 439 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. అంటే 91.5శాతం విద్యార్థులు హాజరయ్యారని వారు తెలిపారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెల్లమడక పంచాయతీ పరిధిలోని గండిక్షేత్రంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి వల్లూరు మండలం అంబవరం గ్రామానికి చెందిన పద్మావతి, రాజగోపాల్ (ఫార్మసిస్టు) దంపతులు రూ.77880లు విరాళం ప్రకటించారు. ఈ నగదుతో పాటు 13 గ్రాముల 960 మిల్లీగ్రాముల విలువైన బంగారు నమామును అందజేసినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిఆరు. ఆ మేరకు మొత్తాన్ని ఆభరణాన్ని శనివారం గండిక్షేత్రంలో తమకు అప్పగించారని వెల్లడించారు. దాతలకు త్రేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశామన్నారు. అన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలు అందజేయాలని కోరారు.

గర్భవతుల నమోదు పక్కాగా జరగాలి

విశాలాంధ్ర - చెన్నూరు : గర్భవతుల నమోదును ప్రతి ఒక్కరూ పక్కాగా చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఐసిడి ఎస్ పిడి శ్రీమతి ఎంఎస్ రాణి పేర్కొన్నారు. శనివారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని సందర్శించారు. అనంతరం వారు అంగన్వాడీ టీచర్స్ మరియు ఏఎన్ఎం ఉద్దేశించి మాట్లాడుతూ గర్భవతుల నమోదు పక్కాగా జరగాలని వారికి అందించే సేవలు సమర్థవంతంగా ఉండాలని రెండు శాఖలు సమన్వయంతో పని చేస్తూ మండలంలోని గర్భవతులు, చిన్న పిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపునకు నేడు చివరి రోజు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఐదు శాతం రాయితీతో ఆస్తి పన్ను చెల్లింపుకు నేడు చివరి రోజు అని ఆదివారం సెలవు రోజు సైతం పన్ను చెల్లింపుకు అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ పేర్కొన్నారు. నేడు సెలవు రోజు అయినప్పటికీ మున్సిపల్ కార్యాలయం కౌంటర్‌లో పన్ను స్వీకరించడం జరుగుతుం దని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమిత్‌షా వాక్యలు అర్థరహితం: సీపీఐ

విశాలాంధ్ర-బద్వేల్ : ఎన్నికల సమయంలలో ముస్లింలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా భారతీయ జనతా పార్టీ రాజకీయ లబ్ధి కోసం ప్రాకులాడటం దేశ ప్రజలందరికీ తెలుసునని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరసేఖర్ అన్నారు. అందులో భాగంగానే కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా నిన్నటి రోజు తెలంగాణ లోని చేవెళ్ల సభలో ప్రసంగిస్తూ తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారం చేపడితే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటన చేయటం హాస్యాస్పదం అన్నారు. శనివారం స్థానిక బద్వేల్ సిపిఐ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ,ఆంధ్ర ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ముస్లిం రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో ఉండగా అధికారంలోకి వస్తే రద్దు చేస్తాననటం అర్థరహితమన్నారు. అమిత్ షా ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రకటన పై మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరు విప్పకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్ర మోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు, కార్యవర్గ సభ్యులు పీవీ రమణ, పెంచలయ్య, నాగేష్ నాయకులు రేనాటి శ్రీను, తప్పెట సుబ్రమణ్యం, కే.సుబ్బరాయుడు, పాండు, లక్ష్మణ్, నరసింహ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ లేకుండా చూడాలి

విశాలాంధ్ర-వేంపల్లె: డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయుడు దస్తగిరి అన్నారు. వేంపల్లె మండలం తాళ్లపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో శని వారం డీఈఓ ఆదేశాల మేరకు ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఇలాంటి సమయంలో మనం కూడా ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన తదితర పథకాలను అందజేస్తూ విద్యను ప్రభుత్వం ప్రోత్సహి స్తోందన్నారు. విద్యా సామాగ్రిని కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. విద్యార్థుల సమ్మేటివ్ రీక్షాల ఫలితాలను తల్లిదండ్రులకు తెలియజేసివారికి రిపోర్టులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకూరు శ్రీనివాస్, భవాణి, శ్రీనివాసరెడ్డి, మునినాగలక్ష్మి, అబ్దుల్, సీఆర్‌పి కల్యాణి పాల్గొన్నారు.

జగనన్నకు చెబుతామనడం అంటే అది హాస్యాస్పదమే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఒక వైపు ప్రజలందరూ జగన్‌ను దించుతామంటుంటే మరో వైపు జగనన్నకు చెబుతామనడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్ నువ్వే జగన్ ఇవన్నీ చాలక మళ్లీ జగనన్నకు చెబుతామనడం విడ్డూరంగా ఉందన్నారు. గిట్టుబాటు ధర లభించక, బీమా, పరిహారం వంటి వ్యవహారం సక్రమంగా అమలుకాక, పావలా వడ్డీ అందక, డ్రిప్ పరకాలు కూడా రైతులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దింపాలనే నిర్ణయానికి ప్రజలు వచ్చారన్నారు. ఈ విషయాలన్నీ జగనన్నకు చెప్పినా లాభంలేదని వారు చెబుతున్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగినందున , మద్యనిషేదం బదులు మద్య నిసా అమలవుతోందన్నారు. ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని దింపాలని ఎదురుచూస్తున్నారన్నారు. ఇలాంటి స్థితిలో జగనన్నకు చెబుతామ కార్యక్రమమేటని ఆయన ప్రశ్నించారు.

రజకులకు ఇస్తున్న గౌరవం ఇదేనా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు రజకులకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని పర్యాటక శాఖ రాష్ట్ర డైరెక్టర్ లోగడి జయన్న ఆరోపించారు. శనివారం ఈ సందర్భంగా కడప జిల్లా వైఎస్ఆర్సిపి కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో టిడిపి జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు రజకుల ఓట్ల కొరకు ఎస్సీ జాబితాలో చేరుస్తా అంటూ మద్ది పెట్టి తీరా అధికారంలోకి వచ్చాక రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి ఐదు సంవత్సరాలైనా సరిపోవడం లేదని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు జనాలలో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రజల వినతులు స్వీకరిస్తూ తెలుసుకుంటూ ప్రతి ఒక్కరు సమస్య వింటూ నవరత్నాలు ప్రకటించి ప్రతి పేదవాడి ఇంటికి దేవుడయ్యారన్నారు. నవరత్నాలలో కులం చూడకుండా మతం చూడకుండా పార్టీలు చూడకుండా వాలంటరీ ద్వారా అవినీతికి ఎక్కడ తావు ఇవ్వకుండా నీరుగా లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతు ప్రతి పేదవాడు కళ్ళల్లో ఆనందం చూసిన వ్యక్తి మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మళ్లీ 24 సంవత్సరంలో చంద్రబాబు, లోకేష్ అధికారం కోసం రజకులను ఇస్త్రీ పెట్టె వాషింగ్ మిషన్ ఇచ్చి కులవృత్తులు తో బతికే విధంగా చేయడం మమ్మల్ని కించపరిచే విధంగా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మల్లయ్య, సుబ్బరాయుడు, సతీష్, రాష్ట్ర బీసీ నాయకులు పసుపులేటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు, నోటీసులతో ఉద్యమాలను ఆపలేరు: సీపీఐ

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ చేపిన ప్రచార బేరి కార్యక్రమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని... రాష్ట్ర వ్యాప్తంగా అనేక ర్యాలీలు మరియు బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని దీనికి ఉలిక్కిపడిన కేంద్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా నోటీసులు మరియు అరెస్టులు చేయిస్తూ ఉద్యమాలను అణచాలని అనుకోవడం అవివేకమని సిపిఐ కమలాపురం నియోజకవర్గం సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య అన్నారు... కడుపులో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ఎలాంటి అనుమతి లేదని మీరు ఈ సభకు వెళ్ళకూడదు అంటూ పోలీసులు కొమ్మది లోని ఈశ్వరయ్య ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చి.. నేడు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.. రైతులకు సంబంధించి అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.. రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడాలని ఆయన కోరారు.

మేడేను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటీ యూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కడప నగరంలో ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐటీ యూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి పిలుపుని చ్చారు. శనివారం కడప నగరం లోని చిలకల బావి దగ్గర ఉన్న ఏఐటీయూసీ ఆఫీస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి, ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షుడు పిచ్చినేని సుబ్బరాయుడు. మాట్లాడుతూ పెట్టుబడి దారుల మెడలు వంచి ఎనిమిది గంటల పని విధానం సాధించు కున్న అంతర్జాతీయ కార్మికుల హక్కుల దినోత్సవ దినం మేడే ను జయప్రదం చెయ్యాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే పురస్కరించుకుని కడప నగరంలో ర్యాలీ బహిరంగ నిర్వహిస్తున్న ట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర నాయకులు ఎల్లయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం -3లో ఆధార్ కేంద్రం

విశాలాంధ్ర - చెన్నూరు : ఆధార్ అప్డేట్ కోసం ప్రభుత్వం ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఆధార్ కేంద్రం చెన్నూరు సచివాలయం ౩3 లో ఏర్పాటు చేశారని ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. శనివారం ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని బలిసింగనపల్లెలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజా రవాణాను దృష్టిలో పెట్టుకుని అక్కడికి వెళ్లి ఆధార్ సెంటర్ ను ప్రజలు వినియోగించుకోలేకపోతున్నారన్న ఉద్దేశంతో కలెక్టర్ విజయరామరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి మార్పునకు అనుమతి ఇచ్చారన్నారు. అందుకోసం అందరికీ అందుబాటులో చెన్నూరు సచివాలయం- 3లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం నుండి ఆధార్ కేంద్రం అందుబాటులో ఉంటుందని అవసరమైన వారు తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు.

రోడ్లు శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప ఎన్ఎస్ఎస్ యూనిట్ యొక్క స్పెషల్ క్యాంపు శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ పురుషుల కళాశాలలో చెత్తను, ప్లాస్టిక్ కవర్లను తీసేసి రోడ్లను శుభ్రపరచడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ అంకాల నాగరాజు మాట్లాడుతూ చెత్త, ప్లాస్టిక్ కవర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. దీని వలన చుట్టు పక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని సూచించా రు. అనంతరం వాలంటీర్లు రోడ్లన్నింటిని శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లడం జరిగినది.

అన్నదానం చేస్తున్న చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. శనివారం స్థానిక పాతబస్టాండ్‌లో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సంధ ర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లా డుతూ అన్ని దానాల్లో కెల్ల అన్న దానం గొప్పదని, ప్రతి ఒక్కరు దానగుణం కలిగి ఉండాలన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఈ అన్నదానం తనకెంతో తృప్తిని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, రవి, రామచంద్రారాజు పాల్గొన్నారు.

వెలకట్టలేని ఆస్తి విద్య: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: బంగారం, వెండి, నగ దు, భూములు, ఇళ్లు స్థలాలు వీటన్నటి కంటే విద్య అనే ధనం ప్రదా నమైనదని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలలో శ్రీవాణి స్కూలు వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కారంతో విలువలతో క్రమశిక్షణతో కూడిన చదువు నేటి విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. అటువంటి చదువును అందిస్తున్న శ్రీవాణి పాఠశాల యజమాన్యాన్ని సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఐఐ ఆర్‌టి అసోసియేట్ ప్రొఫెసర్ ప్రసాద్, పాఠశాల వ్యవస్థాపకు లు రామగంగిరెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎంఈఓ వీరారెడ్డి, అసిస్టెం టు ప్రొఫెసర్ రత్నకుమారి, ఎంపీపీ గాయత్రి, ఇన్‌చార్జి శ్రీనివాసు లు, కరసాండెంటు హనుమంతరెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఉత్సవాలకు భారీ బందోబస్తు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి ఆరాధన గురుపూజ మహోత్సవాల సంధర్భంగా జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ వంశీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మైదుకూరు రూరల్ సీఐ నరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఆరాధణ గురుపూజ మహోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 350మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లుగా బి.మఠం ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. బ్రహ్మంగారి పవిత్రమైన రోజు కావడంతో సోమవారం రథోత్సవంకు భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ఈ బందోబస్తును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ట్రాఫీక్ సమస్య లేకుండా చూస్తామని అన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి నిర్మూలన జరగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిర్మూలన పూర్తిగా కాబడాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. భూముల విలువ పెరగడంతో అమ్మకాలు, కొనుగోళ్లలో అవినీతి పెరిగిందన్నారు. అవినీతిని అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం పూర్తిగా అవినీతిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎక్కడ అవినీతి జరిగిన చర్యలు చేపట్టేందుకు విజిలెన్స్ ఏసీబీ ఇతర విభాగాలు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడం ప్రధాన ఉద్దేశం అన్నారు. అలాగే సామాన్యుడు రెవిన్యూభూముల రిజిస్ట్రేషన్ విషయంలో తప్పుడు పత్రాలతోను, లంచాల కారణంగా నష్టపోకూడదన్నది తమ ఉద్దేశం అన్నారు. సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలలో అవినీతి ఎక్కువగా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా అందరికీ విన్నవిస్తున్నా.. ఏ ఒక్క కార్యాలయంలోనూ అవినీతి పనులకు నా పేరు వినియోగించినా ఏ ఒక్కరూ నమ్మవద్దని కోరారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఒక్కరికీ కూడా, ఏ నాడూ కూడా మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. నియోజక వర్గంలోని అన్ని మండలాలకు సంబందించిన ప్రభుత్వ భూములుతో పాటు, ఏ సర్వే నెంబర్ భూమి వివరాలనైననూ,ఎన్ ఓ సి ల వివరాలను ఎవరు అడిగినా పూర్తి వివరాలు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇది అధికారుల బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములు అన్యాక్రాంతం కాకూడదు, నిబంధనలుకు వ్యతిరేఖంగా ఏ పని జరగకూడదన్నారు. ప్రజలందరికీ మేలు జరిగేలా, రాయచోటి అభివృద్ధికి అందరమూ కలసి ముందుకు నడుద్దామని శ్రీకాంత్ రెడ్డి వినయ పూర్వకంగా కోరారు.

రాజకీయజీవిత పుట్టినిల్లు పీలేరు

చంద్రబాబుకు జగన్ కు నక్కకు- నాగలోకానికి ఉన్నంత తేడా- సిఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలి: మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో రాష్ట్ర విద్యుత్ అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో అనేక ఆర్ఓ ప్లాంటులు, భవనాలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి మాటలాడుతు రాజకీయజీవిత పుట్టినిల్లు పీలేరు అని పీలేరు ప్రజలను కలిసి చాలా రోజులైంది-మీతో మాట్లాడాలని ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు.30 సంవత్సరాలు నుండి పీలేరు ప్రజలకు నాతో అనుభందం ఉంది.2014 ఎన్నికల్లో వైసిపి మానిఫెస్టో కమిటీలో నేను సభ్యుడిని రుణమాఫీ హామీ ఇవ్వకపోతే ఓడిపోతాం అని అప్పట్లో వైఎస్ జగన్ కు చెప్పను.చేయలేనిది చేస్తానని చెప్పి ప్రజలకు మాట తప్పలేను అని ఆ రోజే జగన్ చెప్పారు రుణమాఫీ చేస్తాను అని చెప్పి రైతులను, మహిళలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు,కరోనా కారణంగా రాష్ట్రం ఆర్థికంగా నష్ట పోయినా, సిఎం వైఎస్ జగన్ ఎక్కడా ఎన్నికల హామీలు పక్కన పెట్టలేదు.ఎన్నికలు జరిగిన మూడు ఏళ్లలో 98.44 శాతం హామీలు నెరవేర్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌దేనన్నారు. జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనూహ్య స్పందన చూపించారు.1.45 కోట్ల ఇళ్లకు ఇప్పటికే వైసిపి సైనికులు చేరుకుని వారి అభిప్రాయాలను సేకరించారు.టిడిపి అధికారంలోకి రాదు అని చంద్రబాబుకి కూడా తెలుసు పైకి దైర్యం చూపుతున్నారు.పెండింగ్ బిల్లులు అన్ని అతి త్వరలో ప్రభుత్వం చెల్లిస్తుంది.కరోనా కారణంగా ప్రభుత్వం రెండు సంవత్సారాలు పాటు ఆదాయం కోల్పోయింది.ఇప్పటికే 2 లక్షల కోట్ల రూపాయలు వివిధ పథకాలు ద్వారా లబ్దిదారుల బ్యాంక్ ఖాతా లో చెల్లించామన్నారు. పీలేరు, తంబళ్లపల్లె, పుంగనూరు, మదనపల్లి కి 2400 కోట్ల రూపాయలతో పైప్ లైన్ ద్వారా నీరు అందిస్తున్నారు.ప్రస్తుతం రెండు రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుంది.త్వరలో మనకు తాగు సాగు నీరు కు ఎటువంటి ఇబ్బందీ ఉండదు.ఈరోజు కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా కేవలం పేదరికం ఆధారంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారు.గతంలో జన్మభూమి కమిటీలు వారి బంధువులకు, కావాల్సిన వారికి ఇచ్చే వారు,చంద్రబాబు కు జగన్ కు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది ప్రజలందరూ సిఎం వైఎస్ జగన్ కు అండగా నిలవాలి.పీలేరు లో మరో సారి చింతల రామచంద్రారెడ్డి ని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,ఏపీడియంసి డైరెక్టర్ హరీష్ రెడ్డి,చిత్తూరు ఎంపి.ఎన్. రెడ్డప్ప, పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీ నాథ రెడ్డి,టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్,పీలేరు ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి,జడ్పీటీసీ, ఏటీ.రత్నాశేఖర్ రెడ్డి,పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా,పీలేరు వైసీపీ నాయకులు కంభం భాస్కర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి,పీలేరు మార్కెట్ యార్డ్ చేర్మెన్ చంద్రగిరి యల్లయ్య, వైస్ చేర్మెన్ రమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ హుమాయూన్, సుంకర చక్రధర్ (చక్రి), పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి, లోకానాథ రెడ్డి,షాకీర్, షబ్బీర్, మునీర్, అభిద్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో దాడి కేసు నమోదు

విశాలాంధ్ర -రామసముద్రం: అనుమానంతో దాడి చేయగా దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ చంద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రామ సముద్రం కు చెందిన ఒక అమ్మాయితో సాదిక్ అనే యువకుడు చనువుగా మాట్లాడుతున్నాడని ఆ అమ్మాయి కనపడకుండా పోవడంతో అమ్మాయి అన్న ఇమ్రాన్ బంధువులు 6 మంది సాదిక్ అతని స్నేహితుడు అదిల్ పై దాడి చేసేందుకు ప్రయత్నించగా అదిల్ పారిపోయాడు. దీంతో ఇమ్రాన్ దాడి చేశారు బాధితుని కథనం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర -రామసముద్రం: శనివారం ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఇన్చార్జ్ ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసముద్రానికి చెందిన ఓ మైనర్ బాలికను కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా శ్రీనివాసపురం తాలూకా సోమయాజులపల్లికి చెందిన నవీన్ అనే యువకుడు స్థానికంగా ఒక అమ్మాయితో పెయింట్ వేసేందుకు వచ్చి పరిచయం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో అమ్మాయికి ప్రేమ అనే నేపంతో ఈనెల 24వ తేదీ అమ్మాయితో పారిపోయాడు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైనర్ బాలికను స్పెషల్ టీం తో 24 గంటల్లో అమ్మాయికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు . ఈ మేరకు నవీన్ పై ఫోక్సు చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఇంటి పన్నులు చెల్లింపునకు నేడు చివరి అవకాశం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపల్ పరిధిలోని ఇంటి యజమానులు నేటిలోగా 2023-24 సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు పూర్తిగా ఒకేసారి చెల్లించి 5%రిబేట్ పొందవచ్చునని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. మున్సిపల్ పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధి కి సహకరించాలని ప్రజలను కోరారు. నేడు ఆదివారం అయినప్పటికీ ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం నందు ఇంటి పన్నుల వసూలు కేంద్రం ఉదయం 8 గంటల రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మీ సచివాలయ పరిపాలనా కార్యదర్శి కి కూడా ఇంటి పన్ను చెల్లించి రసీదు పొందవచ్చునని తెలిపారు.

ఉచిత వేసవి యోగా శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-గాలివీడు: గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్థానిక రవిచంద్ర స్కూల్ నందు మే 3వ తేదీ నుండి జూన్ 3 వతేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 7:30 వరకూ ఉచిత యోగా శిక్షణా శిబిరం నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణా తరగతులను జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి నందు సుశిక్షితులైన యోగా మాస్టర్ నంది మండలం అంజనేయులుచే శిక్షణా కార్యక్రమం నిర్వహించబడునన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటలను దృష్టిలో ఉంచుకొని భావి ఆరోగ్య అవసరానికి యోగా ఒక నివారణ ఔషధంగా ఉపయోగపడుతుందని ఇంతటి చక్కటి అవకాశాన్ని మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మరింత సమాచారం కొరకు 6300488481, 9963005134, 6304665404 చరవాణిలో సంప్రదించవచ్చన్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పిద్దాం

విశాలాంధ్ర-గాలివీడు: బడికి దూరంగా వున్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పిద్దామని ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న పేర్కొన్నారు.శనివారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ చైర్మన్ రజితతో కలసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి శెలవు దినాల్లో బడి బయటి పిల్లలను,ఆవాస ప్రాతాల్లోని పిల్లలను గుర్తించాలన్నారు.తల్లిదండ్రుల బాధ్యతను తెలియజేస్తూ పిల్లలను బడిలో చేర్చేలా వారి సహకారం తీసుకోవాల న్నారు. విద్యార్థుల ప్రగతి,ప్రభుత్వ పాఠశాలల పట్ల గౌరవం కలిగివుండేలా కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి ఘనసన్మానం

విశాలాంధ్ర-పీలేరు : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కి పీలేరు ఎంపీపీ సతీష్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు కంభం భాస్కర్ రెడ్డి, ఘనంగా గజమాలతో సత్కరించగా, పీలేరు వైసీపీ యువ నాయకులు సునీల్ కుమార్ రెడ్డి శ్రీవెంకటేశ్వరా స్వామి చిత్ర పటం జ్ఞాపికను అందజేశారు.

ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర -రాజంపేట: ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుంచి నిర్వహించనున్న మెగా సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ గ్రాండ్ మాస్టర్ సునీల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల 30 నిమిషాల వరకు, సాయంత్రం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు జీఎంసీ క్లబ్ ఆవరణలో మార్షల్ ఆర్ట్స్ నందు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. టైక్వాండో, కుంగ్ఫు, సిలబం (కర్రసాము) లలో నిష్ణాతులైన, అనుభవం గల మాస్టర్లచే శిక్షణ ఇవ్వబడుతుందని., ఈ మెగా సమ్మర్ క్యాంపును ఆసక్తి గల యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరములకు 9052794890, 9440500042 చరవాణి ద్వారా సంప్రదించాలని కోరారు.

గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో శనివారం సీటీయం క్రాస్ రోడ్ నందలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన, 14 వ ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. భారతీయ అంబేడ్కర్ సేన, నారాయణ హృదయాలయ వారితో కలిసి ఏర్పాటు చేసిన ఈ గుండె వైద్య శిబిరాన్ని సీటీయం క్రాస్ రోడ్ సర్పంచ్ భర్త మరియు ఏపీయూడబ్ల్యూజే స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బండపల్లి అక్కులప్ప, బాస్ నేత పీటీయం శివప్రసాద్, గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కిరణ్ లతోకలిసి, అఖిల భారత గాండ్ల, తెలికల సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటరమణ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో నారాయణ హృదయాలయ వైద్య బృందం పాల్గొని 142 మందికి స్క్రీనింగ్ చేశారు. ఈసీజీ, ఎకో, బిపి, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి, డాక్టర్ కన్సల్టెషన్ కూడా ఉచితంగానే అందజేశారు. పరీక్షల్లో 7 మందికి గుండె సంబందిత జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ జరిగింది. వీరికి కోలార్ లోని నారాయణ హార్ట్ సెంటర్ నందు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా శస్త్ర చికిత్సలు అందించనున్నట్లు బాస్ నేత శివప్రసాద్ తెలిపారు. వైద్య శిబిరం నిర్వహణకు సహకారం అందించిన సర్పంచ్ భర్త బండపల్లి అక్కులప్పకు శివప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు సందర్భంగా నిర్వాహకులు వైద్య బృంద సభ్యులను దుస్సాలువలతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్న దళితులు :సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దళితులు పూరి గుడిసెలలో దుర్భర జీవనాన్ని గడుపుతున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి నాగమ్మ, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలోని ఓబులవారిపల్లి మండలం జ్ఞానంపల్లి దళితవాడను జ్యోతి చిన్నయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా దళితులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు చెందాల్సిన ప్రభుత్వ పథకాలు పక్క దారి పట్టాయని విమర్శించారు. దళితుల పేరు చెప్పి అగ్రవర్ణాల వారు అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితుల పట్ల వివక్షత కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్ఞానంపల్లి దళితివాడలో తరతరాలుగా 32 కుటుంబాల వారు నివసిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు గానీ, రాజకీయ నాయకులు గాని సందర్శించకపోవడం దారుణమని విమర్శించారు. వర్షాకాలంలో వర్షపు నీరు గుడిసెల్లోకి వచ్చి తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఉపాధి పనులు కూడా సక్రమంగా కల్పించకపోవడం దారుణమని నిప్పులు చెరిగారు. నేటికీ పూరి గుడిసెలలోనే నివసిస్తున్నారంటే దళితవాడ పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం అధికారులపైన ఎంతైనా ఉందన్నారు. కబ్జాకు గురైన భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని జ్ఞానంపల్లి దళితవాడ గ్రామస్తులకు 8వ అసైన్మెంట్ కమిటీ సమావేశంలో గుర్తించి వారికి భూములు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి తిరుపాలయ్య, టి.సునీత, కిజియా, సరస్వతి, నరసమ్మ, లక్ష్మిదేవి, చిన్నక్క, పెంచలమ్మ తదితరులు నియోజకవర్గ కార్యదర్శి వెంట పరిశీలనలో పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లె మండల కేంద్రంలోని మురికినీటి కాలువలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రామ చంద్రా రెడ్డి మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం పారిశుధ్య కార్మికులతో మురికి కాలువలలోని చెత్త చెదారం అడ్డు పడకుండా తీయించారు.

నీటి సరఫరా,పారిశుధ్య సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: నీటి సరఫరా పారిశుద్యం వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన రాయ చోటి పట్ట ణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యల పై ఆరా తీసారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవరసర సేవలు అందించే విషయం లో ముందుంటామని తెలిపారు. పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో సమస్యల పై ఆరా తీశారు. 29 వ వార్డులో నెలకొన్న సమస్యల పై కౌన్సిలర్ సాదక్ అలీ,10 వ వార్డు గౌస్ ఖాన్, మూసాతో కలసి పరిశీలించారు. ఠానా సమీపాన వీధుల్లో ఎన్ హెచ్ రోడ్ అనుసంధానం రోడ్లు,నీటి పైప్ ఇంటర్ కనెక్షన్ సమస్య కౌన్సిలర్ కమీషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం చిత్తూర్ రోడ్ లోని కాలనీ నందు నీటి సమస్య పై ప్రజలతో చర్చించారు.

అలరించిన నర్తనశాల కీచక వధ రాత్రి కీచక వధ

విశాలాంధ్ర- రామాపురం: మండల కేంద్రం లోని రామాపురం లో మహాభారత యజ్ఞంలో భాగంగా శనివారం నాలుగవ రోజు పగలు నర్తనశాల కీచక వధ కార్యక్రమాన్ని హరిదాసు తిరుపతి వాస్తువులు డీఎంకే సీతాలక్ష్మి ఆధ్వర్యంలో హరికథ ప్రజలకు అర్థమయ్యే రీతిలో గానం చేయడం అందర్నీ ఆకట్టుకుంది. రాత్రి కీచక వద డ్రామాల రూపంలో లక్కిరెడ్డిపల్లి మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర నాట్య కలమండలి మల్లి నాయుడు వారిచే డ్రామా ప్రదర్శించి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.. ఈ మహాభారత యజ్ఞం కార్యక్రమానికి లక్కిరెడ్డి పల్లె. రామా పురం. వీరబల్లి. రాయచోటి. తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతం డాలుగా వచ్చి హరికథను వీక్షించారు. మహాభారత యజ్ఞానికి వచ్చిన భక్తులంద రికీ అన్నదాన కార్యక్రమాన్ని దాతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాభారత యజ్ఞం కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి. విశ్వనాథ్ రెడ్డి. నాగభూషణ్ రెడ్డి ప్రసాద్ రెడ్డి ఏ. పెద్దరెడ్డి వెంకటరమణ రవి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలలో 38 మంది ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక సీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు హైదరాబాద్ కు చెందిన హెటీరో ఫార్మా కంపెనీ మరియు ఐసిఐసిఐ బ్యాంకు వారు పాల్గొనడం జరిగింది. గత సోమవారం నుంచి జరుగుతున్న ఇంట ర్వ్యూలలో హెటిరో కంపెనీకి 18 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఐసిఐసిఐ బ్యాంకుకు 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సిఎస్ఆర్ డిగ్రీ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కుని ప్రతి సంవత్సరం ప్రాంగణ ఎంపికలకు వివిధ కంపెనీలను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఈరోజు ఎంపికైన విద్యార్థులు వారి చివరి సంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవచ్చునని తెలిపారు. డిగ్రీ చదువుతుం డగానే ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తున్న కళాశాల యాజమాన్యానికి అలాగే వ్యక్తిత్వ వికాసానికి , నైపుణ్యాభివృద్ధికి సహకరించిన అధ్యాపకులకు కళాశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఆదరణ పెరిగింది

విశాలాంధ్ర - రాజంపేట: వైయస్సార్సీపి ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం బోయినపల్లి ఎమ్మెల్యే మేడా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమం విజయవంతమైందన్నారు. గడపగడపకు అందుతున్న సంక్షేమ పథకాల పైన ప్రజలలో విశేష స్పందన ఉందని తెలిపారు. నియోజకవర్గంలో 80 వేలకు పైగా కుటుంబాల నుంచి మిస్డ్ కాల్ లు వచ్చాయని, ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఆదరిస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. నాలుగు సంవత్సరాల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని, రాబోవు ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత మెజారిటీతో గెలవడం ఖాయమని తెలియజేశారు. ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ప్రజలు సంతకం చేసిన పుస్తకాలను ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వెలిగిచర్ల గంగిరెడ్డి, వడ్డే రమణ, వడ్డే శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4 గ్రామాలలో భూసర్వే పూర్తి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నాలుగు గ్రామాలలో భూ సర్వే పూర్తి అయిన 4 గ్రామాలలో రైతులు పొలాలు హద్దుల వద్ద తమ సిబ్బంది రాళ్లను పాతుతున్నట్లు తాసిల్దార్ వైఎస్ సత్యానందం తెలిపారు. ఈ సందర్భంగా తాసి ల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ప్రస్తుతం బండపల్లి. సరస్వతి పల్లి. పోత్తుకూరు పల్లి నీలకంఠ రావు పేట గ్రామాలలో భూరీ సర్వే పూర్తయిందని ఆ గ్రామాలలో తమ సిబ్బంది రైతుల భూముల హద్దుల వద్ద రాళ్ళను పాతు తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో అన్ని గ్రామాలలో. భూ రీ సర్వేలను పూర్తి చేస్తామన్నారు. భూరి సర్వేలో రైతులు సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వి ని చేసుకోవాలని ఆయన కోరారు.

మేడేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం గవర్న మెంట్ హాస్పిటల్ వద్ద జరిగే మే డే ఉత్సవాన్ని జయ ప్రదం చేయాలని చిట్వేల్ మండలంలో ఉండే అన్ని ప్రజా సంఘం నాయకులు ఆటో కార్మిక నాయకులకు ఏఐటియుసి మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు పిలుపునివ్వడం జరిగినది. ముఖ్యఅతిథిగా చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మండల కార్యదర్శి తిప్పన మని మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి చిరస్మరణీయమైన రోజు మేడే అని 1886వ సంవత్సరంలో చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం జరిపిన పోరాటం ప్రపంచగతిని మార్చిందని, ఈ పోరాటపు వెలుగు కిరణం ప్రపంచమంతా నలుమూలల పాకి 137 వ మే డే దినోత్సవాన్ని ఘనంగా కార్మిక వర్గం నిర్వహించుకుంటుందని వారన్నారు. 8 గంటల పని దినం కోసం లక్షల మంది కార్మికులు తమ రక్తాన్ని చిందించి తమ రక్తంతో తడిచిన ఎర్ర చొక్కాను ఎగరవేసి సాధించినటువంటి రోజు కార్మిక హక్కునీ మే డే గా ప్రతి సంవత్సరం మే 1 వతేదిన జరుపుకుంటున్నామన్నారు.

మా భవిష్యత్ నువ్వే జగన్ కు విశేష స్పందన: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మా భవిష్యత్ నువ్వే జగన్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో మొదటి స్ధానం సాచడం నాయకులు, కార్యకర్తల కృషి ఫలితమే అని ఎమ్మెల్యే నవాజ్ బాష పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైయిర్ పర్సన్ మనుజా రెడ్డి, వైస్ చైర్మన్ జింక వెంకట చలపతి, కౌన్సిలర్లు,, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపిపిలు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి శూన్యం..రంగులకు ప్రధాన్యం

టిడిపి కట్టించిన నీటి ట్యాంకులకు వైసీపీ కొత్త రంగులు: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు: గత నాలుగు సంవత్సరాలుగా వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని కేవలం హంగులు ఆర్భాటాలు రంగులు వేయడానికి మాత్రమే పరిమితం అయిందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు.శనివారం ఆయన మండలంలోని ఎగువ గొట్టివీడు పంచాయితీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎగువగొట్టివీడు గ్రామాన్ని సందర్శించి త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక అభివృద్ధి నిధులు ద్వారా (ఎస్డీఎఫ్) 15 కోట్లు నిధులను మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గోరాంచెరువు ,ఎగువగొట్టి వీడు ,మాధ వరం, ఎండపల్లి, వరిగ వరకు పైపులైనుతోపాటు,ఓవర్ హెడ్ ట్యాంకులను కూడా నిర్మించడం జరిగిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని పక్కన పెట్టడంతో పాటు ప్రాజెక్టులో ఇంటెక్ వెల్ ,మోటార్ల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడం దారుణం అన్నారు.రాయచోటిలో వరుసగా ఎన్నికవుతున్న స్థానిక శాసనసభ్యునికి సమస్యల పరిష్కారంపై ధ్యాస లేదని కేవలం ధనార్జన పైనే ధ్యాస కలదని విమర్శించారు.ఈ ప్రాంతంలోని సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందిం చేందుకు అమలు చేయనున్న ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడంపై ఆయన మండిపడ్డారు.ముఖ్యంగా రైతాంగానికి పెట్టుబడి రాయితీ పంటల భీమాను పక్కనపెట్టి కేవలం రూ.7500 రైతు భరోసాతో రైతులను నట్టేట ముంచడం జరుగుతున్నదని తెలిపారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు,మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కెడేం లక్ష్మయ్య ,సర్పంచ్ పార్థసారథి రెడ్డి మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, ప్రభాకర్ నాయుడు, గీదర ఈశ్వర్ రెడ్డి, చిన్నపరెడ్డి ,మాజీ ఎంపిటిసి పెద్ద రెడ్డప్ప నాయుడు ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఉమా శంకర నాయుడు, టిడిపి మండల నాయకులు శివప్ప నాయుడు, కదిరప్ప నాయుడు, ఖాదరవల్లి, అరిఫుల్ల, షానవాజ్,చరణ్ కుమార్ నాయుడు,కిషోర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

2014 నుంచి బిజెపి అంటకాగిన చంద్రబాబు

- వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు బిజెపి అంటకాగినట్లు వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆరోపించారు. శనివారం రాయచోటి లోని జిల్లా మైనారిటీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా యన్టీ రామారావు టిడిపిని స్థాపించారన్నారు. 2019 నుంచి చంద్రబాబు కాంగ్రెస్ వంచన చేరారని ఆరోపించారు. తిరిగి మళ్లీ బిజెపితో బిజెపి విధానాలు, అమిత్ షా, మోడీ విధానాలు నచ్చుతున్నాయి అని చంద్రబాబు చెప్పడం విచారకరమన్నారు. విశ్వసనీయత, విధానం, క్రెడిబులిటీ లేని వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు. పూటకో మాట అవసరానికి ఓ బాట అన్న విధంగా చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని తెలిపారు. ఆత్మగౌరవంతో సోనియా గాంధీని దిక్కరించి ప్రజల్లోకి వెళ్లి 3500 పైచిలుకు పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. ముస్లింల రిజర్వేషన్లు ఎత్తివేస్తామని నినదించిన వ్యక్తి అమిత్ షా అని తెలిపారు. అలాంటి వ్యక్తి విధానాలు నాకు నచ్చుతున్నాయి అని చంద్రబాబు చెప్పడం దారుణం అన్నారు. ముస్లింలపై చంద్రబాబుకు ఎంత కక్ష ఉందో అర్థమవుతున్నదన్నారు. అందుకే ఆయన ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాయించకపోగా, ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేకపోయాడు అన్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం, మండలి డిప్యూటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు, ఇలా రాజకీయ రంగంలో సైతం మైనార్టీలకు పెద్దపీట వేశారని తెలిపారు. టిడిపి హయాంలో మైనారిటీల కోసం 2200 కోట్లు ఖర్చు చేస్తే జగన్మోహన్ రెడ్డి హయాంలో సంక్షేమ పథకాల ద్వారా దాదాపు 22 వేల కోట్లు మైనార్టీలకు అందాయన్నారు. మైనార్టీలకే కాక ఎస్సీ, ఎస్టీ, బీసీ ల సంక్షేమం గురించి చిత్తశుద్ధితో ఏ పార్టీ పని చేస్తుందనేది ప్రజలు గమనించాలన్నారు. చంద్రబాబు రెండు వేల కోట్లు ఖర్చు చేస్తే వైయస్ జగన్ 22 వేల కోట్లు ఖర్చు చేశారు గణాంకాలతో సహా తెలుస్తోందన్నారు. బాదుడే బాదుడు, ఇదేమి కర్మ అంటూ వైసీపీ ధరలు పెంచింసిందని బురదజల్లుడు కార్యక్రమం చేపట్టారని తెలిపారు. బిజెపి సర్కార్ అమాంతంగా ఇంధనం ధరలు, గ్యాస్ పెంచివేసిన కారణంగా నిత్యవసర సరుకులు ధరలు పెరిగితే బిజెపి విధానాలు చంద్రబాబు నచ్చుతాయంటున్నారని తెలిపారు. బిజెపితో పొత్తు కోసం అనేకమార్లు పవన్ కళ్యాణ్ ద్వారా రాయబారాలు నడిపిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. అది కుదరకపోవడంతో తానే స్వయంగా రంగంలోకి దిగి తనకు పొత్తు ఇచ్చి అధికారంలోకి తీసుకురావాలని కాళ్లబేరానికి దిగాడన్నారు. పద్ధతి, విధానం, విశ్వసనీయత, క్రెడిబులిటి లేని వ్యక్తి చంద్రబాబు అన్నారు. అధికారంలోకి రావడానికి ముస్లీం లను ఇబ్బందులకు గురిచేసే మతతత్వ పార్టీ తో కలిసి వచ్చే నాయకులకు ఎపి లోని ముస్లీములే కాక విశ్వసనీయత లేని చంద్రబాబు కు యస్సి, యస్టీ, బిసి మైనారిటీలందరు గుణపాఠం చెప్పాలన్నారు.

మదనపల్లె-పీలేరు జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-పీలేరు: ఎన్ హెచ్ -71 మదనపల్లి-పీలేరు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మా ణానికి బోడంవారిపల్లె ప్రజలు సహకరించాలని కలెక్టర్ గిరీష పిఎస్ ఆ ప్రాంత ప్రజలను కోరారు. శనివారం పీలేరు మండలం, బోడం వారిపల్లె గ్రామంలో జరుగుతున్న మదనపల్లె-పీలేరు, జాతీయ రహదారి నిర్మాణ పనులను కలెక్టర్ గిరీష పిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మదనపల్లె-పీలేరు జాతీయ రహదారి పూర్తయితే ఈ ప్రాంతం నూతన శోభ సంతరించుకుంటుందని ఈ ప్రాంత ప్రజలందరూ జాతీయ రహదారి నిర్మాణ పనులకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పీలేరు మండలం, బోడంవారిపల్లె గ్రామంలో దాదాపు 50 మంది జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయే బాధితులు ఉన్నారన్నారు. వీరందరూ ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారాన్ని తీసుకొని తర్వాత మీకు నష్టపరిహారం సరిపోకపోతే ఆర్బిట్రేషన్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే బోడం వారిపల్లె రూపు రేఖలు మారిపోపోయి ఈ ప్రాంతానికి మరింత వ్యాల్యూ పెరుగు తుందన్నారు. ప్రతి ఒక్కరు రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి, సర్పంచ్ నటశేఖర్, మండల సర్వేయర్, ఎన్ హెచ్ ఎఐ సైట్ ఇంజనీర్లు వెంకటరమణ, శ్రవణ్ కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోరంబోకు స్థలం కోసం వివాదం

ఎమ్మెల్యే అనుచరుల వీరంగం

విశాలాంధ్ర-రాజంపేట: మండల పరిధిలోని డిబిఎన్ పల్లె అరుంధతి వాడలో రోడ్డు పోరంబోకు స్థల వివాదం రాజకీయ రంగు పులుముకుంది. డిబిఎన్ పల్లె అరుంధతి వాడ పరిధిలో సర్వే నెంబర్ 174 లో రాజంపేట పట్టణానికి చెందిన జాఫర్ వల్లి ఖాన్ అనే వ్యక్తి 1995లో 18.745 సెంట్లు మురళి అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు సమాచారం. 28 సంవత్సరాలుగా ఉన్న ఆ జాగాను విక్రయించే ప్రయత్నంలో రోడ్డు పోరంబోకు స్థలాన్ని 13 అడుగుల మేర ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ ఆ గ్రామ దళితులు అడ్డుకున్నారు. శనివారం మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జాగాను సర్వే చేపట్టారు. గ్రామస్తులంతా మూకమ్మడిగా తమకు రోడ్డు నుంచి 13 అడుగుల మేర పోరంబోకు స్థలం ఉందని, ఆ జాగా వదిలేసి సర్వే నిర్వహించాలని అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం చెలరేగింది. ఎమ్మెల్యే అనుచరులు ఇందులో ప్రముఖ పాత్ర వహిస్తూ దళిత గ్రామంలోని పోరంబోకు స్థలాన్ని ఇతరులకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ పూర్వీకుల కాలం నుంచి రోడ్డు నుంచి 13 అడుగుల జాగా తమకు ఉందని, అధికార బలం, రాజకీయ బలంతో తమకు అన్యాయం చేస్తే సహించేది లేదని గ్రామస్తులు ముక్త కంఠంతో తెలియజేస్తున్నారు. రోడ్డు నుంచి మూడు అడుగులు మాత్రమే వదులుతామని ఎమ్మెల్యే అనుచరులు పట్టుబట్టి కూర్చోవడంతో ఇద్దరి మధ్యన వివాదం తారస్థాయికి చేరుకుంది. ఈ వివాదం చిలికి చిలికి గాలి వానలా మారకముందే ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామనడం హాస్యాస్పదం

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సి బషీరునిస మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ముస్లిం రిజర్వేషన్ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉండగా అమిత్ షా రద్దు చేస్తాననడం అర్థం లేని మాట అధికార దాహంతో అమిత్ షా చేస్తున్న వింత పనులు ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. ఎన్నికల సమయంలో ముస్లింలపై వివాదాస్పద వాక్యాలు చేసి తద్వారా భారతీయ జనతా పార్టీ లబ్ధి కోసం ప్రాకులాడటం దేశ ప్రజలందరికీ తెలుసు. కేంద్ర హోంశాఖ మాత్యులు అమిత్ షా తెలంగాణలోని చేవెళ్లలో ప్రసంగిస్తూ రానున్న ఎన్నికలలో బిజెపి అధికారం చేపడితే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదం. అమిషా ముస్లింల రిజర్వేషన్లపై కాకుండా దేశ ప్రజల ఉన్నతి కోసం పాటుపడండి మీరు పోయాక కూడా నాలుగు కాలాలపాటు ప్రజ ప్రజలు గుర్తుపెట్టుకుంటారు. మత రాజకీయాల లొల్లితో తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉంది జాగ్రత్త పడండి. కర్ణాటక రాష్ట్రంలో బిజెపి ముస్లింల రిజర్వేషన్ తీసివేసింది. దేశవ్యాప్తంగా తొలగిస్తామని చెప్తున్నారు మీ పార్టీకి నూకలు చెల్లే కాలము దగ్గరికి వచ్చింది. ప్రధానితో విభేదాలు లేవు మా ఇద్దరి విషయం ఒకటే మోడీ గ్రేట్ అంటున్న చంద్రబాబు ముస్లింల రిజర్వేషన్లు మీ విజన్ ఒకటేనా లేక విభేదిస్తారా మీరు ప్రజల కోసం ఉంటారా మత రాజకీయాల కోసం ఉంటారా జగన్ మీరు చెప్పండి ముస్లిం యువతులు మీ అక్క చెల్లెలు కాదా మీరు బిజెపితో రిజర్వేషన్ల కోసం యుద్ధానికి దిగరా లేక వాళ్లతో లాలూచీ అవుతారా ఇలా జరిగితే కేవలం ముస్లింలకే కాదు అగ్రకులాలకు 10 శాతం నష్టం జరుగుతుంది. కొంచెం ఆలోచించండి ప్రజల వైపు ఉండాలని మహిళా సమాఖ్య తరపున తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమములో మహిళలంతా కలిసి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మబ్బుల పారి, బిబిజాన్, షంషాద్, ఆరిఫున్, హసీనా, జమీల, జిలాని, పర్వేన్ మున్ని, ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రిజర్వేషన్లకు నిరసనగా ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ సర్కిల్లో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేయడానికి నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తార్, బండి జకరయ్య-కాంగ్రెస్, లక్ష్మిరెడ్డి -టిడిపి, గాలి చంద్ర- సిపిఐ, రామ్మోహన్- సిపిఎం జకీర్ మౌలానా- ఎస్‌డిపిఐ తదితరులు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ముస్లింలకు బిజెపి ప్రభుత్వంగా రిజర్వేషన్లు రద్దు చేస్తామని ముస్లింల ఓట్లు మాకు అక్కర్లేదని తెలంగాణలో జరిగిన ఓ బహిరంగ సభలో హోంమంత్రి అమిత్ షా చెప్పడం లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగానికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఈ అహంకార పూరిత వ్యాఖ్యలను అఖిలపక్షంగా పూర్తిగా ఖండిస్తున్నాం. తొలగించిన ఈ మైనారిటీల రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీలకు కల్పిస్తామని చెప్పటం విడ్డూరంగా ఉంది. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లను ఎప్పుడో కల్పించడం జరిగింది. ఇప్పుడు ప్రత్యేకంగా వీరు కల్పించేది ఏమీ లేదు. ఇదంతా విభజించు పాలించు అను బ్రిటిష్ వాడి నీతి. ఈ నీతి ప్రకారం దళితులు ముస్లింలను విభజించేందుకు చేసే ప్రయత్నమే. ఈరోజు ముస్లింల వంతయితే రేపటి రోజున దళితుల వంతవుతుంది. దేశంలో మనువాదాన్ని అమలు చేయడానికి ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీల యొక్క కుట్ర మాత్రమే. దేశంలో ముస్లింలు - దళితుల పైన భౌతికపరమైన దాడులు మాత్రమే కాకుండా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పరోక్ష దాడులు తీవ్రమవుతున్నాయి. దళితులు ముస్లింలపై జరుగుతున్న అన్ని విధములైన దాడులను కలసికట్టుగా ఎదుర్కొంటాం ముస్లింల రిజర్వేషన్ విషయమై బిజెపి ప్రభుత్వం రద్దు చేయకుండా కలసికట్టుగా ఎదుర్కొంటాం అన్నారు.

పురాతన వ్యాధి ఆధునిక చికిత్సతో నయం: డాక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-పీలేరు: అవగాహన లోపంతోనే నేటికి సుఖ వ్యాధులు పూర్తి నిర్మూలనా దశకు చేరు కోవడం లేదని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. శనివారం పీలేరు పట్టణ మోడల్ కాలనీ నిర్వహించిన ఫ్యామిలీ ఫిజిషన్ కార్యక్రమములో భాగంగా, సుఖ వ్యాధులు నివారణ చర్యలు అంశముపై చంద్రశేఖర్ ప్రజలకు అవగాహన కల్పించారు. పొత్తికడుపులో నొప్పి, స్రావాలు, దురద, జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట, కీళ్ల నొప్పులు, మానసిక, సమస్యలతో మొదలయ్యే ఈ వ్యాధులు దంపతులలో ఏ ఒక్కరికి ఇలాంటి ఆరోగ్య సమస్యలున్నా, ఇద్దరు చికిత్స పొందితేనే సత్ఫలితాలు ఉంటాయని, రక్త పరీక్షల ద్వారా నిర్ధారించే ఈ వ్యాధులు ఉంటే వంధత్వము ,శిశువు ముందుగానే జన్మించడం, పుట్టే బిడ్డ అంగవైకల్యముతో జన్మించడం జరుగుతుందని,వ్యక్తిగత శుభ్రత లోపం, సురక్షితం కానీ లైంగిక చర్యల వలన వ్యాపించే గనేరియా, సిఫిలిస్, మొదలగు సుఖ వ్యాధుల నిర్మూలనకు అవగాహన కలిగి సత్వర చికిత్సతో వ్యాధి నిర్మూలన సాధ్యమని డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య పర్యవేక్షకులు కుసుమ, ఏ.యన్.యం,లక్ష్మి, వెంకటరత్నం, నాగసుధ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల వనరులను కాపాడుకోవడం ఉపాధ్యాయుల బాధ్యత

రిసోర్స్ పర్సన్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-పీలేరు: పాఠశాలల సామాజిక తనిఖీ పై ప్రధానోపాధ్యాయులు కి శిక్షణా సమావేశం పీలేరు మండలం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల , గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు "పాఠశాలల సామాజిక తనిఖీ " పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖధికారి యం బాలాజీనాయక్ ఆధ్వర్యం లో, రిసోర్స్ పర్సన్ నాగేశ్వర రావు నిర్వహించారు. శిక్షణ ను ఉద్దేశించి మండల విద్యా శాఖాధికారి యం బాలాజీనాయక్ మాట్లాడుతూ.పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహిస్తామని తెలిపారు.రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ..పాఠశాల భౌతిక వనరులు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులు ,ఫర్నిచర్ త్రాగునీరు విద్యుత్ సౌకర్యము, పాఠశాల ఫైర్ సేఫ్టీ ,పాఠశాలలో నిర్వహించు వివిధ రకాల పరీక్షలు, సహ పాఠ్య కార్యక్రమాలు,జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, గ్రంథాలయం, ప్రయోగశాల, బోధన అభ్యసన సామాగ్రి, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో ప్రవేశాలు పెంచుట, బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించుట, బాల బాలికల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు,పాఠశాల అభివృద్ధిలో పేరెంట్స్ కమిటీలను భాగస్వామ్యం చేయుట, మొదలగు అంశాలపై ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.ఈ సర్వే ను మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పక పూర్తి చేయాలని,ఈ కార్యక్రమం పాఠశాల అభివృద్ధి కి దోహద పడుతుందని తెలిపారు.ఈ సర్వే ని పాఠశాలలలో తల్లిదండ్రుల సమావేశములో చర్చించి నేడు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్స్ లు,ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో

శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : శుక్రవారం విడుదలైన జెఇఇ మెయిన్స్ 2023 సెషన్- 2 ఫలితాలలో శ్రీ వెంకటేశ్వర కాలేజీ విద్యార్థులు అయిన జి .సి.వంశీ సాయి కుమార్ రెడ్డి 99.13 పర్సెంటైల్ యస్.జాహ్నవి 96.99 పర్సెంటైల్ కె. సాయి రుత్విక్ రెడ్డి 95.02 పర్సెంటైల్, ఆర్. ఖాజా రహమాతుల్లా 91.9 పర్సెంటైల్ సాధించి జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచినందుకు కళాశాల కరెస్పాండంట్ కె. పాండు రంగారెడ్డి, ప్రిన్సిపల్ రామ క్రిష్ణారెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

యంజె అర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణం లోని ఎం జ్ ర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జరిగిన మేజ్ జాబ్ మేళ కు విశేష స్పందన వచ్చినట్లు కళాశాల చైర్మన్ ఎం పి అవినాష్ కుమార్ రెడ్డి తెలియజేసారు.ఈ జాబ్ మేళ ను మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సౌజన్యం తో మొత్తం మీద 20 కంపెనీ లు కళాశాల కు విచ్చేసి వివిధ రంగాలైన సాఫ్టవేర్ , కోర్, మ్యానుఫ్యాక్చరింగ్ ఫైనాన్స్, ఇతరత్రా రంగాలకు సుమారు 1240 మంది విద్యార్థులు హాజరు కాగా 312 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీ లు పాల్గొన్నాయి 1. టెక్ మహేంద్ర, 2. డిక్సన్, 3. హీరో గ్రూప్, 4. ముత్తోట్ ఫైనాన్స్, 5. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు, 6. అల్ సెట్, 7. నెక్స్ట జెన్, 8. ఇన్నోవా 9. యంగ్ మైండ్స్, 10. భారత్ ఫఫ్. 11. నోవాక్, 12, 24/7.ఐ, 13. హెచ్‌బీ ఫైనాన్సియల్ సర్వీసెస్, 14. వైస్ గ్రూప్, 15, సోలేరా, 16. గోసేవ, 17, సో, 18, మైస్, 19. బీన్స్ సర్వీసెస్ మరియు 20. టీసీలు కంపెనీ లు పాల్గొన్నట్టు మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి వెంకట్ తెలియఉజేశారు. ఈ మెగా జాబ్ మేళ ద్వారా ఉద్యోగాలు ఎ పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు సుమారు 45 లక్షల వార్షిక వేతనం అందుకోనున్నట్లు కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి తెలియఉజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం శిక్షణ ఇచ్చినటువంటి స్టాఫ్ అభినందించారు. ఈ కార్యక్రమం లో డా రెడ్డి ఖాసీం, డా సతీయరాజ్ పాల్గొన్నారు.

కిడ్నీ రాకెట్ ప్రధాన నేరస్తులను కఠినంగా శిక్షించాలి: జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూ రు: విశాఖ కిడ్నీ రాకెట్ ప్రధాన నేరస్తులను కఠి నంగా శిక్షించాలని జన సేన పార్టీ సీనియర్ నాయకులు గంధం శెట్టి దినకర బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తన కార్యాలయం వద్ద పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను గంజాయి మద్యానికి బానిస చేసి అవయవ దోపిడీకి పాల్పడడం తీవ్రమైన నేరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం జీవనాధారం కల్పించక పోవడంతో యువత పెడదోవ పడుతుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలననే మత్తు పదార్థాలు వాడకం పెరిగిపోతుందన్నారు. ఆడ మగ చిన్న పెద్ద తేడా లేకుండా గంజాయి మద్యం కు పాల్పడటం దారుణం అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కిడ్నీ రాకెట్ అసలు నేరస్తులను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మెహర్ బాబా నగర్‌లో చోరీ

నగదు, బంగారం అపహరణ

విశాలాంధ్ర-రాజంపేట: పట్టణం లోని నలంద పాఠశాల వద్ద గల మెహర్ బాబా నగర్‌లో గుర్తు తెలి యని వ్యక్తులు ఓ ఇంటిలో చోరీ చేసి నగదు, బంగా రాన్ని అపహరించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు మెహర్ బాబా నగర్‌కు చెందిన అశోక్ పి.ఆర్.ఆర్.డి లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్య ప్రియాంక అప్పారాజుపేట లో అగ్రికల్చర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. పిల్లలు సెలవులు కావడంతో లక్కిరెడ్డి పల్లెలోని తమ అమ్మమ్మ ఇంటికి వెళ్లారు. దంపతులిద్దరూ ఉద్యోగులు కావడంతో ఉదయాన్నే ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారని ఇంటి యజమాని అశోక్ తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి కటాంజనంకు ఉన్న తాళాలు పగలగొట్టి, ఇంటిలో వస్తువులన్నీ చిందరవందరగా ఉండడంతో అనుమానించి చూసేసరికి బీరువాలో ఉన్న నగదు, బంగారం అపహరణకు గురి అయినట్లు తెలిసిందని బాధితులు తెలిపారు. ఐతే రూ 1.50 లక్షలు నగదు, బంగారం ఉండగా కేవలం రూ.50 వేలు నగదుతో పాటు కొంత బంగారం వదిలేసి 11.5 తులాల బంగారం మాత్రం పట్టుకెళ్లారని తెలియజేశారు. దొంగలు హడావిడిలో కొంత నగదు, బంగారాన్ని వదిలి వెళ్లారా.? అని అనుమానించాల్సి వస్తోందని తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభ నుండి ప్రజలనుండి విశేషా స్పందన లభించిందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు.శనివారం మంత్రి పర్యటన అనంతరం మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథరెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరు మండలంలోని 94,193 కుటుంబాలను కలసి పర్యటించడం జరిగిందని,ఇందులో దాదాపు 84 వేల కుటుంబాలు మిస్సేడ్ కాల్స్ ఇచ్చి వైసీపీ ప్రభుత్వానికి ప్రజల నుండి స్పందన వచ్చిందని తెలిపారు.7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలు వారి కోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించామని తెలిపారు.క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ క్యాడర్ నిబద్ధత, పట్టుదలతో పని చేసి ఈ సర్వేని పారదర్శకంగా నిర్వహించారు. ఈ అద్భుతమైన ఫలితాలతో దేశంలోని ఏ రాజకీయ పార్టీ చేపట్టలేని అతిపెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే నిలిచిందని తెలిపారు.కుల, వర్గ, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా.. భారీ స్థాయిలో పాల్గొన్నందున సర్వేకు అపూర్వ స్పందన వచ్చింది. నిష్పక్షంగా ఈ సర్వేని నిర్వహించడం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. సాగిన ప్రజల నుంచి వచ్చిన మద్దతుకు రుజువుగా ఈ ప్రజా మద్దతు పుస్తకం మీ ముందు ఉంచుతున్నాం. ఈ ప్రజా మద్దతు బుక్లెట్స్ ను చూడండి.. రాష్ట్ర ప్రజలు వారి భవిష్యత్తు కోసం సీఎం జగన్ను మాత్రమే విశ్వశిస్తున్నారని చెప్పడానికి ఇదే సాక్ష్యమని తెలిపారు.

పోలీసు బందోబస్తు నడుమ ప్రభుత్వ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని బోయినపల్లి గ్రామంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో శనివారం పోలీసు బందోబస్తు నడుమ తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత రెండు రోజుల క్రితం అక్కడ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వెళ్ళిన రెవెన్యూ అధికారులపై షేక్ అమీనాభి అనే మహిళ వీరంగం సృష్టించి చలివేంద్రం పనులను అడ్డుకున్న విషయం తెలిసిందే .అయితే ఈరోజు తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి మన్నూరు ఎస్సై భక్తవత్సలం కు ఫోన్ చేసి చలివేంద్రం ఏర్పాటు కు పోలీసు బందోబస్తు కావాలని సూచించారు. దీంతో మన్నూరు ఎస్ఐ భక్తవత్సలం ఏఎస్ఐ సుబ్బరాజును కానిస్టేబుల్స్ పంచలింగాలు ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్ ను పంపించారు. దీంతో హుటాహుటిన పోలీసులు మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న స్థలం వద్దకు చేరుకొని చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న స్థలంలో కంపవేసి అక్కడే భీష్మించి కూర్చుని ఉన్న షేక్ అమీనా బిని అక్కడి నుంచి పంపిం చేందుకు ప్రయత్నించారు. అయితే ఆ మహిళ ఇక్కడ చలివేంద్ర ఏర్పాటు చేసేందుకు వీలు లేదంటూ మళ్లీ పోలీసులు పైకి రెవెన్యూ అధికారుల పైకి తిరగబడింది. పోలీసులు కలుగజేసుకుని గట్టిగా షేక్ అమీనాభికి వార్నింగ్ ఇచ్చి అక్కడ నుంచి పంపించి వేశారు. తర్వాత తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి ఆ స్థలం వద్ద కూర్చుని దగ్గరుండి చలివేంద్రం పనులు ప్రారంభించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. షేక్ అమీనాభి ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన రూములకు సంబంధించి ఆమెకు త్వరలోనే నోటీసులు ఇచ్చి ఆ షెడ్లను తొలగిస్తామని విలేకరులకు తెలిపారు. చలివేంద్రం నిర్వహణకు ప్రతిరోజు ఒక గ్రామ సేవకున్ని అక్కడ నియమిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్ గ్రామ సేవకులు సుబ్బరాయుడు ప్రసాదు ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రం ఏర్పాటు విషయంలో తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చలివేంద్రం ఏర్పాటు విషయంలో విద్యార్థినికి న్యాయం చేయలేకపోతున్నానని బాధపడుతూ పలువురు ఒత్తిడిలతో వారం రోజులు పాటు నలిగిపోయారు. వాటిని అన్నింటినీ అధికమించి చలివేంద్రాన్ని పోలీసు బందోబస్తు మధ్య ఎట్టకేలకు ఈరోజు ఏర్పాటు చేసి ప్రారంభించారు.

తహశీల్దార్ కు అభినందనలు తెలిపిన విద్యార్థిని రాశి : మా తల్లిదండ్రులు నాకు ఇచ్చిన పాకెట్ మనీని దాచుకొని ఆ సొమ్ముతో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని అందుకు నాకు అనుమతి ఇవ్వాలని నెల రోజులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి నా నాకు అనుమతి లభించలేదు సార్. అయినా పర్వాలేదు. ప్రభుత్వం తరఫున మీరు మా ఇంటి ముందర ఉన్న ఖాళీ స్థలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నేను చేయాల్సిన మంచి పనిని మీరు చేశారు. ఇందుకు నేను మీకుప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని బోయినపల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని రాశి తహసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డికి తెలిపారు. వేసవి కాలం ముగిసిన తర్వాత మీరు ప్రభుత్వం తరఫున ఈ చలివేంద్రాన్ని ఒకవేళ నిర్వహించలేక పోతే తనకు అనుమతిస్తే నేను దాచుకున్న సొమ్ముతో 365 రోజులు పాటు ఈ చలివేంద్రాన్ని తాను నిర్వహిస్తానని ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్రమణ్యరెడ్డికి విద్యార్థిని రాశి తెలిపారు. స్పందించిన తహసిల్దారు సుబ్రహ్మణ్యం రెడ్డి విద్యార్థిని రాశి దాతృత్వానికి చూసి అభినందించారు.

డస్ట్ బిన్లను అమ్ముకుంటున్నారు

- చేతితో చెత్తను ఎత్తే పరిస్థితి..
- మురికి నీరు ఇళ్లలోకి ప్రవహిస్తోంది
- ప్రజలకు బియ్యం సక్రమంగా అందడం లేదు..
- మురికి కాలువలు, రోడ్లు ఎందుకు వేయరని నిలదీత
- ఒక్క రూపాయి అభివృద్ధి జరగకుండా అడ్డకుంటున్నారు..
- కమిషనర్, చైర్ పర్సన్ లపై
- అధికార పార్టీ కౌన్సిలర్ గిరిజా ఫైర్

విశాలాంధ్ర-మదనపల్లి : ప్రజలకు ఉచితంగా అందించాల్సిన డస్ట్ బిన్లను 10,50,100 రూపాయలకు అమ్ముకుంటున్నారు.. కాలవల్లో మురికి నీ తొలగించే కార్మికుడు కరువయ్యాడు.. వీధుల్లో చెత్త ను కార్మికులు చేత్తో ఎత్తే పరిస్థితి నెలకొంది.. ప్రజలకు ఉచిత బియ్యం కొంతమందికే పరిమితం చేశారు.. వార్డు అభివృద్ధి కొరకై మురికి కాలువల నిర్మాణాలు రోడ్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని పదేపదే కోరుతున్న ఆలకించి తీర్చే అధికారులు నిద్రమత్తులో తూగుతున్నారు .. కౌన్సిల్ సమావేశం నందు గత కొన్ని నెలలుగా కమిషనర్ ప్రమీల, చైర్పర్సన్ వరపన మనుజా రెడ్డి ల దృష్టికి తీసుకువచ్చిన ఏమాత్రం స్పందించకపోవడం ఎంతవరకు సబబు అని అధికార పార్టీ కౌన్సిలర్ గిరిజ సాయి శేఖర్ రెడ్డి మండిపడ్డారు.. ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ అవినీతికి పాల్పడుతూ, పని చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఓ వాలంటీర్ ను మరో వార్డుకు మార్చాలని కోరారు.. తమ వార్డు నుండి పదే పదే సమస్యలను విన్నవిస్తున్న వాటిని పరిష్కరించలేని కమిషనర్ చైర్పర్సన్ లు ఎందుకు అంటూ కౌన్సిలర్ గిరిజ ఫైర్ అయ్యారు.. అధికార పార్టీ కౌన్సిలర్ అయిన తనకే ఇన్ని ఇబ్బందులు సృష్టిస్తారా అంటూ కమిషనర్ ప్రమీల చైర్ పర్సన్ వరపన మనోజ కిరణ్ రెడ్డి లను నిలదీశారు.. శనివారం మున్సిపల్ కార్యాలయం నందు చైర్పర్సన్ వరపన మనుజ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ వరపన మనూజ రెడ్డి మాట్లాడారు ప్రస్తుతం ఎండాకాలంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .పట్టణంలో ప్రజలకు నీటి సమస్య రాకుండా అధికారులు ముందుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.. అనంతరం కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించారు. తూతూ మంత్రంగా సాగుతున్న కౌన్సిల్ సమావేశంలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ గిరిజ పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి అధికారులను చైర్పర్సన్ ను నిలదీయడంతో కౌన్సిలర్లు, అధికారులు ఒక్కసారిగా నోళ్లు వెళ్ళపెట్టారు.. అధికార పార్టీకి చెందిన తన వార్డ్ కు అభివృద్ధి చెయ్యనియకుండా ఇంత వివక్ష చూపుతుంటే ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.. వార్డులో ఒక్క రూపాయి అభివృద్ధి పని ఏమైనా చేశారా అంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. తన వార్డ్ లో ఉన్న రెండు చౌక దుకాణాలను మరో ప్రాంతాలకు మార్చెయ్యడం తో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. ప్రవేట్ వ్యక్తుల పర్యవేక్షణలో డస్ట్ బిన్లను,తో పాటు వాలింటిర్లే వెలి ముద్రలు వేసి బియ్యం తీసుకుని స్వాహా చేస్తూ దందా చేస్తున్నారు..గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వాలింటీర్ ను తొలగించమని స్వయంగా ఎమ్మెల్యే చెప్పిన తొలగించక పోవడం వెనక అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.. వార్డులోని సమస్యలను పరిష్కరించడం చేతకాకపోతే రాజీనామా చేసి వెళ్లిపోవాలంటూ అధికారులను నిలదీశారు.. కమిషనర్ చైర్పర్సన్ ఇద్దరు చేస్తాం చూస్తాం అంటూ రెండు మాటలు చెప్పి సైలెంట్ అయిపోవడం సర్వసాధారణం అయిపోయిందని కౌన్సిలర్ మండిపడ్డారు.. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ప్రసాద్ బాబు బాలచంద్రశేఖర్ రామిశెట్టి శివయ్య రామకృష్ణారెడ్డి మందపల్లి వెంకటరమణ షేక్ కరీముల్లా ప్రసాద్ బాబు వసీం అక్రమ్ లతో లతోపాటు తదితరులు పాల్గొన్నారు

3 వ తేదీ నిత్య కల్యాణ దేవతా మూర్తులకు బ్రహ్మోత్సవాలు

ముస్తాబవుతున్న రామాపురం పుణక్షేత్రం

విశాలాంధ్ర- కమలాపురం : రామాపురం పుణ్య క్షేత్రం లో వెలసిన హరి హర దేవతా మూర్తులు నిత్య కల్యాణ దేవతా మూర్తులు శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి , దేవతా మూర్తులతో పాటు సంజీవిని మూలికా సహిత శ్రీ వీరాంజేయస్వామి బ్రహ్మోత్సవాలు మే నెల మూడవ తేది నుంచి ఏడవ తేది వరకు ఐదు రోజులు పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి . రామపురం పుణ్య క్షేత్రం లో శ్రీ రాముల వారి మనోభీష్టం మేరకు స్వయంభూ గా వెలసిన శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అత్యంత దివ్య మహిమల తో భక్తుల పాలిట కొంగు బంగారంగా మారి భక్తుల కోరికలు తీరుస్తుండడం తో భారీ సంఖ్యలో భక్తులు భక్తి శ్రద్ధలతో బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారు. ఆలయ ప్రధాన సేవకులు పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఆలయానికి నూతనంగా రాతి తో ముఖ మంటపాన్ని నిర్మిస్తున్నారు. గుంటూరు కు చెందిన వేద ఘనాపాటి వంశీ కృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు రామనపల్లె వెంకటేశ్వర శర్మ కాశీభట్ల శివరామ శర్మ మారుతీ రామ శర్మ , ఆలయ అర్చకులు అన్నపు రాజు జగదీష్ శర్మ ప్రదీప్ శర్మ నిర్వహణలో బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మూడవ తేది ఉదయం గణపతి పూజ స్వస్తి పుణ్యావచనం అంకురార్పణం కంకణ ధారణ గోపూజ ధ్వజారోహణం తో బ్రహ్మోత్సవ పూజ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి . ప్రతి రోజు మాడవీధులలో మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మాడవీధులలో దేవ వాహనాలలో ఊరేగించ నున్నారు. ఏడవ తేదీ ఉదయం ఆలయ కుంభాభిషేకం సాయంత్రం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మయూర వాహనంపై, శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిని గరుడ వాహనం పై ఊరేగించ నున్నారు. అలాగే వృషభ రాజములకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు.ఏడవ తేది రాత్రికి ఈ.టివి లో ప్రసారమయ్యే జబర్దస్త్ శ్రీదేవి డ్రామా కంపెని, కడప ఫ్రెండ్స్ ఆర్కెస్ట్రా వెంకటేష్ కళాకారులచే గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు దేవాలయానికి విచ్చేసే భక్తాదుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన సేవకులు సాయినాథ శర్మ మాట్లాడుతూ భక్తుల పాలిట కొంగుబంగారంగా మారిన నిత్య కళ్యాణ దేవదామూర్తుల బ్రహ్మోత్సవాలకు భక్తాదులు విశేష సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.